
Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
10-12-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 27

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## ప్రతి ఇంట్లోని కన్న తల్లిలా

# తెలంగాణ తల్లి

**సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..తెలంగాణ అంటేనే కవులు, కళాకారులకు పుట్టినిల్లు**



- డిసెంబర్ 9 తెలంగాణ ప్రజలకు ఇష్టమైన రోజు
- తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించుకోవడం మన అదృష్టం
- గతంలో ఒక పార్టీ తమ కుటుంబం కోసమే ఆలోచించింది
- కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రజల కోసం ఆలోచిస్తుందన్నాది
- పదేళ్లలో బీఆర్ఎస్ అప్పులకుప్పగా మార్చింది
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 'టీజీ'గా 'టీఎస్'
- సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం
- పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు
- అందెశ్రీని సన్మానించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయంత్రం హైదరాబాదులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 20 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. వేదమంత్రాల సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గేయ రచయిత అందెశ్రీని సీఎం సన్మానించారు.గుండుపూసలు, హారం, ముక్కుపుడక, ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు. వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్న కంకులు తెలంగాణ తల్లి చేతిలో పొందుపరిచారు.

మిగతా 2లో

## మనోజ్ ఆధీనంలోకి
# 'మంచు టౌన్'!

- బౌన్సర్ల సాయంతో జల్‌పల్లిలోని ఫామ్‌హౌస్ స్వాధీనం
- మధ్యాహ్నం సోదరుడితో మంచు లక్ష్మి చర్చలు
- రాత్రి పహాడీషరీఫ్ పోలీసుస్టేషన్‌కు వెళ్లిన మనోజ్
- తనకు, తన భార్యకు, పిల్లలకు ముప్పు ఉందని ఫిర్యాదు
- మోహన్‌బాబుపై 329, 351, 115 సెక్షన్ల కింద కేసు నమోదు
- కొద్దిసేపటికే మనోజ్, మౌనికపై వాట్సాప్ ద్వారా మోహన్‌బాబు ఫిర్యాదు
- తన భద్రత, ఆస్తుల విషయంలో భయపడుతున్నానని వెల్లడి

2లో




హైదరాబాద్: సినీ నటుడు మంచు మోహన్‌బాబు కుటుంబంలో రేగిన కలకలానికి సంబంధించి సోమవారం కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్ శివార్లలోని జల్‌పల్లిలో ఉన్న ఆయన ఫామ్‌హౌస్ 'మంచు టౌన్'ను ఆయన కుమారుడు మంచు మనోజ్ స్వాధీనం చేసుకున్నా రు.



## దేశాన్ని
# అస్థిరపర్చే కుట్ర!

- బీజేపీ అధ్యక్షుడు నడ్డా ఆరోపణలు
- తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ చీఫ్ ఖర్గే
- రాజ్యసభలో ఇద్దరి మధ్య మాటల యుద్ధం



## నాగబాబుకు
# రాష్ట్ర మంత్రి పదవి

- సానా, బీద పేర్లు ఖరారు
- టీడీపీ రాజ్యసభ అభ్యర్థులుగా ఎంపిక చేసిన చంద్రబాబు
- పార్టీలో సీనియర్లకు దక్కని గౌరవం
- గల్లా జయదేవ్, కంభంపాటి, యనమలకు షాక్
- డీల్ ప్రకారం బీదకు.. డబ్బు బలం ఉండడంతో సానాకు ఛాన్స్
- ఎంపిక తీరుపై టీడీపీలో అసంతృప్తి

2లో




# చరిత్ర తెలియని దద్దమ్మలు

- కాంగ్రెస్ సన్నాసులతో అప్రమత్తంగా ఉండాలి
- ఏ పథకమూ అమలు చేయకుండానే విజయోత్సవాలా?
- ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. బీఆర్ఎస్‌దే గెలుపు
- 420 హామీలపై పోరాటాలకు సిద్ధం కావాలి
- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

మేడ్చల్/దుండిగల్: రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, 90 నుంచి 100 సీట్లు గెలుస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. సోమవారం గండిమైసమ్మలో నిర్మించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగించారు. రుణ మాఫీ చేసినట్లు గొప్పలు చెప్పిన రేవంత్‌రెడ్డి మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లో ఒక్కరికీ రుణమాఫీ ఎందుకు కాలేదని కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ సభలో ప్రసంగిస్తున్న సమయంలో రుణ మాఫీకి సంబంధించిన పలు పత్రాలను బాధిత రైతులు కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారు.




# ప్రతి ఇంట్లోని కన్న తల్లిలా తెలంగాణ తల్లి



# నాగబాబుకు రాష్ట్ర మంత్రి పదవి

న్యూఢిల్లీ: టీడీపీ రాజ్యసభ అభ్యర్థులుగా వ్యాపారవేత్తలు సానా సతీష్, బీద మస్తానరావు పేర్లను చంద్రబాబు ఎట్టకేలకు సోమవారం ఖరారు చేశారు. ఎన్డీయే కూటమి తరపున మూడో స్థానాన్ని బీజేపీ కూడా తన అభ్యర్థిగా ఆర్. కృష్ణయ్యను ప్రకటించింది. రాజ్యసభ అభ్యర్థులుగా ఖరారైన ఈ ముగ్గురూ మంగళవారం నామినేషన్లు దాఖలు చేయనున్నారు. వాస్తవానికి.. ఈ మూడు స్థానాలు అంతకుముందు వైఎస్సార్‌సీపీకి చెందినవే.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్‌సీపీ తరపున రాజ్యసభ సభ్యులుగా ఉన్న బీద మస్తానరావు, మోపిదేవి వెంకటరమణ, ఆర్. కృష్ణయ్యలను ప్రలోభాలతో రాజీనామా చేయించారు. ఆర్థికంగా స్థితిమంతుడైన బీద మస్తానరావు రాజీనామా సమయంలోనే తిరిగి ఆ స్థానాన్ని తనకే కేటాయించేలా టీడీపీతో డీల్ కుదుర్చుకుని ఆ పార్టీలో చేరారు. కృష్ణయ్య సైతం మళ్లీ తనకే సీటు ఇచ్చే ఒప్పందంతో రాజీనామా చేసి బీజేపీలో చేరారు. తిరిగి సీట్లు ఇవ్వాలనే ఒప్పందం, భారీ ఆర్థిక లావాదేవీల నేపథ్యంలోనే వీరిద్దరికీ సోమవారం సీట్లను ఖరారుచేశారు.ఇక మోపిదేవి వెంకటరమణ రాజీనామా చేసిన స్థానాన్ని టీడీపీలో ప్రస్తుతం బలమైన లాబీయిస్టుగా ఉన్న సానా సతీష్కు కేటాయించారు. ఈయన గత ఎన్నికల్లో కాకినాడ ఎంపీ సీటు ఆశించినా దక్కలేదు. ఆయన చాలాకాలం నుంచి టీడీపీ, జనసేన పార్టీల కోసం పనిచేస్తూ భారీగా నిధులు సమకూరుస్తున్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి పదవిని కట్టబెట్టారు. ఇప్పుడు ఏకంగా రాజ్యసభ సీటు ఇచ్చారు.ఈ స్థానం కోసం మాజీ ఎంపీలు గల్లా జయదేవ్, కంభంపాటి రామ్మోహనరావులు తీవ్ర ప్రయత్నాలు చేసినా ఫలితం దక్కలేదు. సానా సతీష్ లోకేశ్‌కి అత్యంత సన్నిహితుడిగా మారడం, పార్టీలో ఇప్పుడాయన చెప్పిన మాటే నడుస్తుండడంతో ఆయనకే రాజ్యసభ అవకాశం దక్కింది. పార్టీలో ఎంతోమంది సీనియర్లు, ముఖ్యులు ఉండగా వారందరినీ పక్కనపెట్టి లాబీయిస్టులుగా ఉన్న వీరిద్దరికీ పదవులివ్వడం టీడీపీలో చర్చనీయాంశంగా మారింది.

**నాగబాబుకు మంత్రి పదవి..**

నిజానికి.. ఈ మూడు స్థానాల్లో ఒకదాన్ని ఆశించిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సోదరుడు నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చేందుకు చంద్రబాబు అంగీకరించి ఆ మేరకు ప్రకటన చేశారు. ఖాళీ అయిన మూడు స్థానాల్లో రెండింటిని టీడీపీ తీసుకోగా ఒకదాన్ని బీజేపీకి కేటాయించడంతో జనసేనకు అవకాశం లేకుండాపోయింది.

# దేశాన్ని అస్థిరపర్చే కుట్ర!

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: పార్లమెంట్ సమావేశాల్లో అదానీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుబడుతున్న నేపథ్యంలో అధికార బీజేపీకి 'జార్జ్ సోరోస్' అస్త్రం దొరికింది. అమెరికన్-హంగేరియన్ వ్యాపారవేత్త జార్జ్ సోరోస్ ఫౌండేషన్ నిధులు సమకూరుస్తున్న సంస్థతో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి సంబంధాలు ఉన్నాయని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ అంశంపై పార్లమెంటులో చర్చించాలనే డిమాండ్‌ను తెరపైకి తెచ్చింది. బీజేపీ ఆరోపణలపై సోమవారం రాజ్యసభలో గందరగోళం నెలకొంది. కేంద్ర మంత్రి జేపీ నడ్డాబీ రాజ్యసభలో ప్రతిపక్ష నేత ఖర్గే మధ్య మాటల యుద్ధం నడిచింది. కాంగ్రెస్ పార్టీ విదేశీ శక్తుల చేతుల్లో 'సాధనం'గా వ్యవహరిస్తోందని నడ్డా ఆరోపించారు. సోరోసతో కాంగ్రెసకు సంబంధాలు ఉన్నాయని, భారత్‌ను అస్థిరపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దీనిపై ఖర్గే తీవ్రంగా స్పందించారు. నడ్డా అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. సమస్యల నుంచి ప్రజల నుంచి దృష్టి మరల్చేందుకే బీజేపీ నిరాధార ఆరోపణలు చేస్తోందన్నారు. ఈ క్రమంలో నడ్డా, ఖర్గేలను తన చాంబర్‌కు రావాలని ధన్‌ఖడ్ ఆదేశించారు. విపక్ష పార్టీల ఎంపీలు తాము లేవనెత్తిన అంశాలపై చర్చించాలని పట్టుబట్టడంతో సభ వాయిదాల పర్వంలో నడిచింది. రెండోసారి వాయిదా అనంతరం సభ తిరిగి ప్రారంభమైన తర్వాత నడ్డా మాట్లాడుతూ.. ఫోరమ్ ఆఫ్ డెమోక్రటిక్ లీడర్స్ ఇన్ ఆసియా ఫసిఫిక్ ఫౌండేషన్‌కు సోరోస్ సంస్థ నిధులు సమకూరుస్తోందన్నారు. ఆ ఫౌండేషన్‌కు సోనియా సహ అధ్యక్షురాలిగా ఉన్నారని చెప్పారు.ఇది చాలా తీవ్రమైన అంశమన్నారు. 'ఇది భారతదేశ ప్రతిష్ఠను దెబ్బతీస్తుంది. జాతీయ భద్రతపై ఆందోళనను పెంచుతోంది. దేశ భద్రతతో కాంగ్రెస్ ఆటలు ఆడుకుంటోంది. అందుకే ఈ అంశంపై చర్చించాలని కోరుకుంటున్నాం' అని పేర్కొన్నారు. దీంతో సోనియా, సోరోస్ సంస్థ సంబంధాలపై వెంటనే చర్చ చేపట్టాలని కోరుతూ బీజేపీ ఎంపీలు నినాదాలు చేశారు. బీజేపీ సభ్యుల డిమాండ్‌పై కాంగ్రెస్ ఎంపీలు ఖర్గే, జైరాం రమేశ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని లేవనెత్తేందుకు బీజేపీ ఎంపీలను ఎలా అనుమతించారని చైర్మన్‌ను అడిగారు. సభలో లేని వ్యక్తి గురించి మాట్లాడడం వారి ప్రతిష్ఠను దిగజార్చడమేనన్నారు. చైర్మన్ ధన్‌ఖడ్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి రిజిజు మాట్లాడుతూ.. సోనియా-సోరోస్ మధ్య సంబం?ధాలు దేశ భద్రతకు ఆందోళనకరమన్నారు. కాగా,సభలో చైర్మన్ ధన్‌ఖడ్, కాంగ్రెస్ ఎంపీ జైరాంరమేశ్ మధ్య వాగ్వాదం జరిగింది. చైర్మన్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని రమేశ్ ఆరోపించారు. గందరగోళ పరిస్థితులతో చైర్మన్ సభను మంగళవారానికి వాయిదా వేశారు.




(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. సచివాలయం, ట్యాంక్ బండ్ పరిసరాలు జనసముద్రంగా మారాయి. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు అని అన్నారు. సోనియా జన్మదినం రోజే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చేందుకు అంతా కలిసి పోరాడామని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు. డిసెంబర్ 9 తెలంగాణ ప్రజలకు ఇష్టమైన రోజని, కృష్ణా, గోదావరి నదులు హైదరాబాద్‌లో ప్రవహించినట్లు ఉందన్నారు. ఈరోజు తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించుకోవడం మన అదృష్టమని, తెలంగాణ వారికి ఎన్నో అవమానాలు ఎదురయ్యాయని అన్నారు. గతంలో ఒక పార్టీ కేవలం తమ కుటుంబం కోసమే ఆలోచించిందన్నారు. గతంలో ఒక పార్టీ కేవలం తమ కుటుంబం కోసమే ఆలోచించిందని, మా పార్టీ మాత్రం ప్రజల కోసం ఆలోచిస్తుందన్నారు. యావత్ తెలంగాణ మొత్తం పండగ చేసుకునే పర్వదినం డిసెంబర్ 9గా అభివర్ణించారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు చేపట్టి మొదటి ఏడాదిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసుకుందని, తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. ఉమ్మడి రాష్ట్రం సమయంలో తెలంగాణ సంస్కృతిని అవహేళన చేశారని, నేడు మన సంస్కృతి సాంప్రదాయాలు చాటి చెప్పేలా తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసుకున్నామన్నారు. గత పాలకులు కుటుంబం గురించి ఆలోచించారే కానీ యావత్ తెలంగాణ గర్వించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలన్న ఆలోచనకు నోచుకోలేదంటూ బీఆర్ఎస్ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. తాను తెలంగాణ తల్లిని చూసిన సమయంలో తన తల్లిని చూసిన భావన కలిగిందని, అదే భావన యావత్ తెలంగాణ కలిగే విధంగా తెలంగాణ తల్లిని రూపొందించినట్లు తెలిపారు. తెలంగాణ అంటేనే కవులు, కళాకారులకు పుట్టినిల్లని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తాము 'టీఎస్'ను 'టీజీ'గా మార్చామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యమం ఉవ్వెత్తున ఉన్న రోజుల్లో అందరూ 'టీజీ' అని రాసుకున్నారని గుర్తు చేశారు. కానీ గత ప్రభుత్వం 'టీఎస్' అని తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతిచోట 'జయ జయహే తెలంగాణ' వినిపించేదని, కానీ రాష్ట్రం వచ్చాక ఆ గేయానికి గౌరవం దక్కలేదని విమర్శించారు. అందుకే తాము ఈ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించామన్నారు. తెలంగాణ పదేళ్ల పాటు వివక్షకు గురైందన్నారు. ఎందరో కవులు, కళాకారులు ఉద్యమానికి ఊపిరిలూదారని, వారిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని తాము సంక్షేమం వైపు నడిపిస్తున్నామన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో ఎందరో కవులు, కళాకారులు, రచయితలు వారి పాటలతో యావత్ తెలంగాణ యువతను చైతన్యపరిచి ఉద్యమం వైపు సాగించడంతోనే తెలంగాణ సాధ్యమైందని సీఎం అన్నారు. తెలంగాణ కోసం గొప్ప కవులు, కళాకారులు కృషి చేశారని, వారిని సన్మానించుకోవడం సత్కరించుకోవడం మన బాధ్యతగా సీఎం పేర్కొన్నారు.వారిలో గూడా అంజయ్య, గద్దరన్న, బండి యాదగిరి, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ, పాశం యాదగిరి, యాదగిరి రావులకు ఫ్యూచర్స్ సిటీలో 300 గజాల స్థలము, ప్రభుత్వం నుండి కోటి రూపాయల ఆర్థిక సాయం, తామర పత్రాన్ని కూడా అందజేస్తున్నట్లు సీఎం బహిరంగ సభ సాక్షిగా ప్రకటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పదేళ్లలో బీఆర్ఎస్ అప్పులకుప్పగా మార్చిందని దుయ్యబట్టారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చేందుకు అంతా కలిసి పోరాడామని, కాంగ్రెస్ వచ్చిన తర్వాతే రాష్ట్ర ప్రజలకు ఎంతగానో స్వేచ్ఛ లభించిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించామని, అలాగే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘటన కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు రూ.64 వేలకోట్ల వడ్డీ చెల్లించామని, ఇకపై ప్రతిఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు భట్టి తెలిపారు. ఇప్పటివరకు ఎవరూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టలేదని, తొలిసారి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన డ్రోన్ షో ప్రజలను ఆకట్టుకుంది. ఈ డ్రోన్ షో ద్వారా ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రవేశపెట్టిన పథకాలు ప్రతిబింబించేలా ఏర్పాటు చేయడం విశేషం. ప్రజా పాలన ముగింపు ఉత్సవాల సందర్భంగా ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలన్నీ జనసంద్రంగా మారాయి. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.

## మనోజ్ ఆధీనంలోకి 'మంచు టౌన్'!

మనోజ్‌పై దాడి జరిగిందనే వార్తల నేపథ్యంలో ఆదివారం ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరిన మనోజ్.. సోమవారం ఉదయం డిశ్చార్జి అయ్యారు. వెంటనే బౌన్సర్లతో కలిసి వెళ్లి ఫామ్‌హౌస్‌ను స్వాధీనం చేసు కున్నారు. %ఆపై సోమవారం రాత్రి.. తనపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారంటూ పహాడీషరీఫ్ పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఇది జరిగిన గంటలోనే మోహన్‌బాబు వాట్సాప్ ద్వారా రాచ కొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబుకు ఫిర్యాదు పంపారు. అందులో తన కుమారుడు మనోజ్, అతని భార్య మౌనికపై చర్యలు తీసుకోవాలని కోరారు. అసాంఘిక శక్తుల నుంచి తన ప్రాణానికి, తన ఆస్తులకు రక్షణ కల్పించాలని కోరారు.

**పోలీసులకు వైద్య పరీక్షల రికార్డులు**

బంజారాహిల్స్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేరిన మనోజ్‌కు వైద్యులు సిటీ స్కాన్, అల్ట్రాసౌండ్, ఎక్స్‌రే తది తర పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు రికార్డులు డిశ్చార్జి సమయంలో మనోజ్‌కు ఇచ్చారు. వాటిని మనోజ్ వెంటనే వాట్సాప్ ద్వారా పహాడీషరీఫ్ పోలీసులకు పంపారు. తొలుత తన ఇంటికి వెళ్లారు. తర్వాత కొందరు బౌన్సర్లతో కలిసి జల్‌పల్లిలోని మంచు టౌన్‌కు వెళ్లారు. వీరి వెంట కర్నూలు నుంచి వచ్చిన కొందరు భూమా మౌనిక అనుచురులు కూ డా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం దుబాయ్‌లో ఉ న్న మంచు విష్ణు సైతం కొందరు బౌన్సర్లను ఫామ్ హౌస్ వద్దకు పంపారు.ఇలా మనోజ్, విష్ణులకు సంబంధించిన దాదాపు 70 మంది బౌన్సర్లు అక్కడకు చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్రస్తుతం ఈ ఫామ్‌హౌస్ చుట్టూ, గేట్ వద్ద కొందరు మహిళ బౌన్సర్లు కూడా పహారా కాస్తున్నారు. అయితే పహాడీషురీఫ్ పోలీసులతో ఫోన్‌లో మాట్లాడిన మనోజ్.. వారిలో బౌన్సర్లు లేరని చెప్పి నట్లు తెలిసింది. కాగా మనోజ్ ఇంట్లో ఉండగానే మధ్యాహ్నం మంచు టౌన్‌కు వచ్చిన మోహన్‌బాబు కుమార్తె మంచు లక్ష్మి గంటకు పైగా మనోజ్‌తో చర్చలు జరిపి వెళ్లారు. తర్వాత రాత్రి 7 గంటల ప్రాంతంలో మనోజ్ హఠాత్తుగా పహాడీషరీఫ్ పోలీసుస్టేషన్‌కు వచ్చారు. ఆదివారం ఉదయం తనపై పది మంది గుర్తు తెలియని వ్యక్తులు విచక్షణారహితంగా దాడి చేశా రని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు ఇచ్చారు. సీసీ కెమె రాల హార్డ్‌డిస్క్ మాయం అయిందని, దీని వెనుక కిరణ్, విజయ్ రెడ్డి అనేవారి పాత్ర ఉన్నట్లు అను మానాలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ గురవారెడ్డి మాట్లాడుతూ.. మనోజ్ తనపై ఎవరు, ఎందుకు దాడి చేశారో తెలియదని, తనకు, తన భార్యకు, పిల్లలకు ముప్పు ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు.



# చరిత్ర తెలియని దద్దమ్మలు

(మొదటి పేజీ తరువాయి)

దీంతో ఆయన స్పందిస్తూ ఒక్క ఘట్‌కేసర్ మండలంలోనే రుణమాఫీ అయ్యే రైతులు 1189 మంది ఉంటే ఒక్కరికీ కూడా రుణమాఫీ కాలేదని రికార్డులు చూపిస్తుంటే.. రేవంత్‌రెడ్డి మాత్రం రుణమాఫీ రైతులందరికీ చేస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.కాంగ్రెస్ సన్నాసులకు ఇదొక్కటి సాక్ష్యం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు.. 420 హామీలు అమలు జరిగేలా ప్రజలకు మద్దతుగా ప్రజా పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. చరిత్రను తెలుసుకోలేని దద్దమ్మలు కాంగ్రెస్ సన్నాసుల పట్ల అప్రమత్తంగా ఉండకపోతే తెలంగాణను నిండా ముంచుతారన్నారు.రాష్ట్రంలో ఎన్నిక ఏదైనా.. బీఆర్ఎస్‌దే గెలుపు ఉండేలా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇప్పటికే కాంగ్రెస్ సర్కారుపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఏ ఒక్క పథకం అమలు చేయకుండానే ప్రజాపాలన పేరిట విజయోత్సవాలను నిర్వహిస్తూ ప్రజా సంపదను దుర్వినియోగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్య సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595





## తెలంగాణ గ్రూప్-2 హాల్ టికెట్ల విడుదల

### 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు

హైదరాబాద్,డిసెంబర్9(ఆర్ఎన్ఎ): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2024 గ్రూప్-2 హాల్ టిక్కెట్లు విడుదల అయ్యాయి. డిసెంబర్ 9 నుంచి కమిషన్ వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి. గ్రూప్ -2 పరీక్షకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు తెలంగాన పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ ద్వారా అడ్మిట్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవచ్చు. 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో గుర్తించిన 1368 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష జరగనుంది. గ్రూప్-2 సర్వీసెస్ రిక్రూట్మెంట్ పరీక్ష ఉదయం సెషన్లో ఉదయం సెషన్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, పేపర్-3, సాయంత్రం సెషన్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, పేపర్-4 నిర్వహిస్తారు.గ్రూప్ 2 పరీక్షల ఉదయం సెషన్‌లో పరీక్షలు ఉదయం 08:30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్ కోసం మధ్యాహ్నం 1:30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్ కు ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ కు మధ్యాహ్నం 2:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లను మూసివేస్తారు మరియు గేట్లు మూసివేసిన తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థిని అనుమతించరు. మొదటి సెషన్ పరీక్షకు ఉపయోగించిన డౌన్ లోడ్ చేసిన హాల్ టికెట్ కాపీని మిగిలిన సెషన్లకు ఉపయోగించేలా అభ్యర్థులు చూసుకోవాలి. తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు హాల్ టికెట్ భద్రపరుచుకోవాలి. అవసరమైనప్పుడు వాటిని ఉత్పత్తి చేయాలి. తరువాత డూప్లికేట్ హాల్ టికెట్ జారీ చేయరని కమిషన్ స్పష్టం చేసింది. .

# తెలంగాణ ప్రజల ఆకాంక్షలే మాకు ముఖ్యం

### ఎక్కడైనా తల్లికి కిరీటం ఉంటుందా

### తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ

### విగ్రహ ఏర్పాటు, రూపకల్పనపై అసెంబ్లీలో మంత్రుల వివరణ



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలంగాన తల్లి రూపం, విగ్రహ ఏర్పాటుపై సిఎం రేంవత్ రెడ్డి చేసిన ప్రకటనపై అసెంబ్లీలో వాడీవేడీ చర్చ సాగింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రులు అన్నారు. సోనియా గాంధీ లేకుంటే మరో జన్మలో కూడా తెలంగాణ వచ్చేది కాదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ..ఇది తెలంగాణ రాష్ట్ర ప్రకటన రోజు.. నాలుగు కోట్ల ప్రజల కోరిక తీరిన రోజు అని అభివర్ణించారు. ఈ విషయాన్ని సభలో ప్రతిపక్ష నేత గతంలో స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ రోజున ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. గత పదేళ్లలో నీళ్లు, నిధులు, నియామకాలు ఏమీ రాలేదని చెప్పారు. అమ్మలాంటి తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకుంటున్న ఈరోజు.. సభకు వచ్చి శుభాకాంక్షలు చెప్పేది పోయి.. బయట నిరసనలు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. వారికి తెలంగాణపై ప్రేమ లేదని, సొంత ఎజెండాతో పనిచేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ తల్లి అంటే దేవతలా కాదు- మన ఇంట్లో అమ్మలా ఉండాలని తెలిపారు. తెలంగాణ తల్లి రూపంపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ కు లేదని మంత్రి కోమటి రెడ్డి అన్నారు. తెలంగాణ రాదనుకున్న సమయంలో నాలుగుకోట్లు మంది ప్రజల ఆకాంక్ష నెరవేర్చి తల్లి సోనియా గాంధీ అన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవతకు శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు చరిత్రలో నిలిచి పోయిన రోజు అన్నారు. మా ముద్దు బిడ్డ శ్రీకాంతాచారి ఎల్బీనగర్ చౌరస్తాలో కాల్చుకుని జై తెలంగాణ అనే నినాదంతో నాలుగు రోజులు మృత్యువుతో పోరాటం చేసి మృతి చెందాడని అసెంబ్లీలో గుర్తు చేసుకున్నారు. ఇవాళ చరిత్రలో నిలిచిపోయే రోజు.. మన ఆస్తిత్వనికి ప్రతికలైన వ్యవసాయం చేసుకునే తల్లిని ఇవ్వాల తెలంగాణ తల్లి రూపంలో గౌరవించుకునే సందర్భం అని మంత్రి అన్నారు. నాకు తెలంగాణ అంటే ఎక్కడ లేని అభిమానం అందుకే 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశా అన్నారు. 3 సంవత్సరాలు మంత్రి పదవిని అనుభవించే అవకాశం ఉన్న రాజీనామా చేసిన తర్వాత మళ్ళీ అటు వైపు చూడలే అన్నారు. మిలియన్ మార్చ్ లో రబ్బర్ బు÷-లలెట్స్ తగిలినా వెనక్కి తగ్గలేదన్నారు. ఇన్ని చేసిన తర్వాత కూడా రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కాదు.. మన తల్లిలాంటి తల్లి లేకుండా కిరీటాలతో, వజ్ర వైడుర్యాలతో ఉన్న తల్లిని తీస్తారా అని కామెంట్స్ బాధాకరం అన్నారు. తెలంగాణ తల్లి అంటే చాకలి ఐలమ్మ లాగో, మన పల్లెటూరి తల్లిలాగో ఉంటుందని భావిస్తే.. ఇదేంటి ఇలా ఉందనిపించిందన్నారు. మన పోరాటాలు, ఉద్యమాలు, శ్రమజీవులకు ప్రతీకలైన వ్యవసాయం చేసుకునే మన తల్లిలాగ ఉండాలని ఇవ్వాల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతన తెలంగాణ తల్లిని ఆవిష్కరించిందని తెలిపారు. తెలంగాణ అంటే ఆత్మగౌరవం, స్వేచ్ఛా, చైతన్యం.. కానీ, గత పదేండ్లలో జరిగిన సంఘటనలు మనకు మాయని మచ్చల్లా వెంటాడుతున్నయన్నారు. అందుకే, ఇప్పుడు తెలంగాణ అస్థిత్వాన్ని సరైన స్థానంలో నిలబెట్టాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. ఈ క్రమంలోనే మన అస్థిత్వానికి ప్రతీకలు, నిజాయితీకి నిలువుటద్దాలు, కష్టానికి ప్రతిరూపాలైన వ్యవసాయం చేసుకునే స్త్రీమూర్తిని.. పోలిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించామన్నారు. తెలంగాణ తల్లి నమూన విడుదల చేయగానే.. తలపై కిరీటం లేదు, మెడలో నె÷-లకెస్ లేదు, వంటికి పట్టుచీర లేదు.. తెలంగాణ అస్థిత్వాన్ని ఆగం చేస్తున్నరని కొందరు కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు.మన తల్లికి కిరటం లేదు.. మన తల్లికి మెడలో నెక్లేస్ లేదు.. అచ్చ తెలంగాణ మహిళను పోలి ఉంటే ఆస్తిత్వం దెబ్బతిందా? అని ప్రశ్నించారు. కిరీటం లేదని అమ్మను అమ్మ కాదంటమా? ఇదెక్కడి వాదన అని అసెంబ్లీలో కోమటి రెడ్డి మండిపడ్డారు. మంత్రిగా.. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకునిగా.. నేను వాళ్లకు ఒక మాట చెప్పదల్చుకున్న అన్నారు. రాజకీయ ఎదుగుదల కోసం తెలంగాణ పేరు తొలగించుకునే అవకాశవాద పార్టీ కాదు కాంగ్రెస్ అన్నారు. ?రాజకీయాల కోసం తెలంగాణను తీసేసి బీఆర్ఎస్ అని పెట్టుకున్నవాళ్లకి తెలంగాణ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. ఈ రాష్ట్రంలో పార్టీ పేరుకు ముందు తెలంగాణ అని రాసుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. ఇకపోతే తెలంగాణ రావడానికి కారణం సోనియాగాంధీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ చిహ్నంలో మార్పు జరగలేదన్నారు. తెలంగాణ గీతాన్ని రూపొందించి అధికారికంగా ఉపయోగిస్తున్నట్లు వివరించారు. గతంలో ఉన్న విగ్రహాలు పార్టీకి సంబంధించినవని చెప్పారు.

## ప్రతిపక్షాల గొంతునొక్కుతున్న సీఎం రేవంత్

### సీఎం ప్రసంగంలో తెలంగాణ వీరుల ప్రస్తావడం లేకపోవడం బాధాకరం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ప్రతిపక్షాలను బంధించి, వారి గొంతు నొక్కి అసెంబ్లీలో ఏకపక్షంగా చరిత్రలో డిసెంబర్ తొమ్మిదో తారీఖు నిలిచిపోతుందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంలో కేసీఆర్ వీరోచిత పోరాట ప్రస్తావనే లేకపోవడం, సంకుచిత మనస్తత్వానికి అద్దం పడుతున్నది. మీరు ఈరోజు ఆంధ్ర పాలకుల స్క్రిప్ట్‌ను తప్పుల్లేకుండా చదివిండని ఎవరికైనా ఇట్టే తెలిసిపోతుంది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.సూటిగా చెప్పండి.. నవంబర్ 29న కేసీఆర్ ప్రాణత్యాగానికి సిద్ధం కాకపోతే డిసెంబర్ 9న నాటి కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేస్తుండెనా? మీ ప్రసంగంలో ఈ రోజైనా చివర్లో 'జై తెలంగాణ' అనే ధైర్యం, దమ్ము లేని మీరు సోమవారం సాయంత్రం మళ్లీ అందరినీ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రండి అంటున్నరు! ఏ ముఖం పెట్టుకోని రావాలె తెలంగాణ ప్రజలు? మీకు అదానీ-అమ్దానీలే ముఖ్యం. తెలంగాణ సంస్కృతి ముఖ్యం కాదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు.

## స్వలాభం కోసం తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చడం బాధాకరం

### రేవంత్ దుశ్చర్యకు తెలంగాణ కన్నీళ్లు

### ఉద్యమతల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చారు : ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం దురదృష్టకరమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుశ్చర్యకు తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతుందని తెలిపారు. ఉద్యమ తల్లిని నేడు కాంగ్రెస్ తల్లిగా మార్చారని విమర్శించారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని రహదారిలో ఏర్పాటు చేసి.. తెలంగాణ తల్లి అని చెబుతున్న విగ్రహాన్ని చెరసాలలో ఏర్పాటు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని వెల్లడించారు. కోట్లాది మంది తెలంగాణ బిడ్డల్లో స్ఫూర్తి నింపిన తెలంగాణ తల్లి రూపురేఖలను మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బతుకమ్మతో పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణలో తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదని తెలిపారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేశారని మండిపడ్డారు. బతుకమ్మను మాయం చేయడం దురదృష్టకరమని చెప్పారు. బతుకును ఆగం చేశారని, బతుకమ్మను మాయం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లికి నివాళులు అర్పించాలి అనుకుంటే గన్ పార్క్ దగ్గర ముక్కు నెలకు రాయాలన్నారు. ఉద్యమకారులపై తుపాకీ ఎక్కు పెట్టినందుకు తెలంగాణ తల్లికి నివాళులర్పించే హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదని చెప్పారు.

## ఆశా కార్యకర్తల ఆందోళనలో పోలీసుల అత్యుత్సాహం

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): కోఠి డీఎం ఈ కార్యాలయం వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లపై పోలీసులు చేయి చేసుకున్నారు. ఎగిరెగిరి ఓ ఆశా వర్కర్‌ను మహిళా పోలీసులు కొట్టారు. బాధిత ఆశా వర్కర్ ఆ దెబ్బలకు తాళలేక తల్లడిల్లిపోయింది. ఆమెను పోలీసులు అసభ్యకర పదజాలంతో దూషించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.18000 ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోఠి డీఎంఈ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అరెస్టు చేసేందుకు యత్నించారు. దీంతో ఆశా వర్కర్లకు పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసు జులుం నశించాలంటూ పెద్ద ఎత్తున ఆశావర్కర్లు నినాదాలు చేశారు. ఇక ఆశావర్కర్లకు మద్దతు నిలిచిన బీఆర్ఎస్ కార్యకర్తలను కూడా పోలీసులు అరెస్టు చేశారు.



# అదానీ, రేవంత్ భాయ్ భాయ్..

### అసెంబ్లీ గేటు వద్ద టీషర్ట్ లొల్లి!

### బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు

### పోలీసులను నిలదీసిన కేటీఆర్

### కేటీఆర్ఎస్ పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద టీ షర్ట్స్ లొల్లి జరిగింది. అదానీ రేవంత్ భాయ్ భాయ్ అంటూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. అదానీ, రేవంత్ ఫొటోలు ఉన్న టీ షర్టులను ధరించి అసెంబ్లికి రావడంతో.. బీఆర్ఎస్ సభ్యులను గేటు వద్దే అడ్డుకున్నారు. దీంతో అసెంబ్లీ గేటువద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ధర్నా చేశారు. అటు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్ట్ చేసి.. పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 'ఢిల్లీలో అదానితో కుస్తీ.. గల్లీలో దోస్తీనా. రేవంత్ రెడ్డి ఎంత చెప్పినా వినడం లేదు. అందుకే టీషర్టులు ధరించి అసెంబ్లీలో నిరసన వ్యక్తం చేయబోతున్నాం. తెలంగాణ తల్లి మాది. కాంగ్రెస్ తల్లి మీది. బతకమ్మ తీసి.. చేయి గుర్తు పెడతారా' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శాసనసభలోకి వెళ్లకుండా ప్రతిపక్ష నాయకులను అడ్డుకొని అరెస్టులు చేయడం పట్ల.. హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆదానీ దొంగ అని, అవినీతి చేసిండని రాహుల్ గాంధీ తిడితే.. రేవంత్ రెడ్డి ఇక్కడ చీకటి ఒప్పందాలు చేసుకుంటడు. అలయ్ బలయ్ చేసుకుంటడు. ఆదానీతో వేలకోట్ల రూపాయలు ఒప్పందాలు చేసుకుంటడు. ఇదెక్కడి న్యాయం' హరీష్ ప్రశ్నించారు. 'వివిధ మార్గాల్లో ప్రతిపక్షాలు నిరసనలు తెలియచేస్తుంటాయి. అడ్డుకోవడం దుర్మార్గం. అక్రమ సంబంధాలు, చీకటి ఒప్పందాలు బయట పడుతాయని ప్రతిపక్షాన్ని సభలోకి రాకుండా అడ్డుకుంటున్నారు. సభ ఏకపక్షంగా జరిపే ప్రయత్నం చేస్తున్నారు. ఆదానీతో చీకటి ఒప్పందం బయటపడిందని, మేము ప్రశ్నిస్తామని భయపడుతున్నరు. మమ్మల్ని సభలోకి రాకుండా ఎందుకు ఆపుతున్నావు రేవంత్ రెడ్డి? పార్లమెంట్ లో రాహుల్, ప్రియాంకలు ఆదానీ, మోదీ భాయి భాయి అనే స్లోగన్స్‌తో టీషర్ట్స్ వేసుకున్నరు. మేము ఇక్కడ అదే విధంగా మీ చీకటి ఒప్పందాన్ని ప్రశ్నిస్తే తప్పేంటి.. నువ్వు తప్పు చేసినవు కాబట్టే నీకు భయం' అని హరీష్ రావు వ్యాఖ్యానించారు. దీంతో అసెంబ్లీ గేటు-2 వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. రేవంత్, అదానీతో కూడిన టీషర్టు ధరించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొన్నది. ఈ నేపథ్యంలో పోలీసుల అధికారులను కేటీఆర్ నిలదీశారు.



## అదానీతో సీఎం రేవంత్‌రెడ్డి చీకటి ఒప్పందాలు

### రాహుల్ అదానీతో వ్యతిరేకిస్తే.. రేవంత్ అదానీతో జట్టు

### మేము అక్రమాలను బయటపెడుతామనే అడ్డుకుంటున్నారు : మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): అదానీ దొంగ అని, అవినీతి చేసిండని రాహుల్ గాంధీ తిడితే, రేవంత్ రెడ్డి ఇక్కడ చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. శాసనసభలోకి వెళ్లకుండా ప్రతిపక్ష నాయకులను అడ్డుకొని అరెస్టులు చేయడం పట్ల హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. అదానీతో వేలకోట్ల రూపాయలు ఒప్పందాలు చేసుకుంటడు. ఇదెక్కడి న్యాయమన్నారు. వివిధ మార్గాల్లో ప్రతిపక్షాలు నిరసనలు తెలుపుతుంటే అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. అక్రమ సంబంధాలు, చీకటి ఒప్పందాలు బయట పడుతాయని ప్రతిపక్షాన్ని సభలోకి రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.సభ ఏకపక్షంగా జరిపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అదానీతో చీకటి ఒప్పందం బయటపడిందని, మేము ప్రశ్నిస్తామని భయపడుతున్నరు అని హరీశ్‌రావు తెలిపారు. మమ్మల్ని సభలోకి రాకుండా ఎందుకు ఆపుతున్నావు రేవంత్ రెడ్డి, పార్లమెంట్‌లో రాహుల్, ప్రియాంకలు అదానీ, మోడీ బాయి బాయి అనే స్లోగన్స్ తో టీషర్ట్స్ వేసుకున్నరు. మేము ఇక్కడ అదే విధంగా మీ చీకటి ఒప్పందాన్ని ప్రశ్నిస్తే తప్పేంటి..? నువ్వు తప్పు చేసినవు కాబట్టే మేం ప్రశ్నిస్తామని మీరు భయపడుతున్నారని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

## ఎడిటోరియల్



# జనసేనలో 'బియ్యం' చిచ్చు!

ఏపీ రాజకీయాలు కాకినాడ పోర్టు కేంద్రంగా సాగుతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం చుట్టే సాగుతున్నాయి. అంతేకాదు ఈ వ్యవహారం జనసేనలో చిచ్చు పెట్టినట్టు కనిపిస్తోంది. ఇద్దరు ముఖ్య నేతల మధ్య కోల్డ్‌వార్ నడుస్తున్నట్లు సమాచారం. ఈ పరిస్థితిని టిడిపి నేతలు తమకనుకూలంగా మార్చుకుంటున్నట్లు ఇరుపార్టీల్లో జోరుగా చర్చ సాగుతోంది. కాగా కూటమిలోని రెండు పార్టీల మధ్య నెలకొన్న విభేదాలను కొన్నేళ్లుగా కాకినాడ పోర్టును తన స్వంత అడ్డాగా మార్చుకొని లక్షల టన్నుల ప్రజా పంపిణీ వ్యవస్థ -పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా విదేశాలకు రవాణా చేసిన వైసిపి నేత తాను కేసుల నుంచి బయట పడేందుకు చక్రం తిప్పుతు న్నట్లు సమాచారం. ఆ మూడు పార్టీలకు చెందిన కొందరి స్వార్థ, రాజకీయ ప్రయోజనాల

మూలంగానే బియ్యం అక్రమ రవాణాపై సమగ్ర దర్యాప్తు, బియ్యం పట్టుబడిన స్టెల్లా నౌక సీజ్, కేసుల నమోదు, బాధ్యులపై చర్యలు చేపట్టట్లేదని ఆరోపణలొస్తున్నాయి. బియ్యం అక్రమ రవాణాను రాజకీయ విమర్శలకు ఉపయోగించడానికి, వీలైన మేరకు కేసులను తాత్సారం చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జూన్‌లో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ పోర్టు ద్వారా రేషన్ బియ్యం అక్రమ రవాణా అవుతోందంటూ సమీక్ష చేసి, కొద్ది మొత్తంలో బియ్యాన్ని పట్టుకొని, ఈ వ్యవహారంలో ఆలిండియా సర్వీస్ అధికారుల పాత్ర ఉందని ప్రకటిం చారు. అనంతరం కొన్ని మాసాల వరకు ఎలాంటి దర్యాప్తు లేదు. ఇటీవల నెల్లూరు పర్యటనలో ఉన్న డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌కు జనసేన పార్టీకి చెందిన కొందరు నాయకులు స్టెల్లా నౌక గురించి ఉప్పందించారు. ఆ నౌకను దాటించేస్తారన్న ఆలోచనతో హుటాహుటిన పవన్ కళ్యాణ్ కాకినాడ పోర్టుకు చేరుకొని నౌకలో అక్రమంగా తరలుతున్న బియ్యాన్ని సీజ్ చేయించేందుకు ప్రయత్నించారు. మామూలుగా అయితే తమ పార్టీకి చెందిన నాదెండ్ల మనోహర్ సివిల్ సప్లయిస్ శాఖ మంత్రిగా ఉన్నారు. ఆయన్ని అప్రమత్తం చేయకుండా పవన్ కళ్యాణెళి నేరుగా కాకినాడకు వెళ్లడంతో చర్చ మొదలైంది. నాదెండ్లపైనా, సివిల్ సప్లయిస్ అధికారులపై నమ్మకం లేకనే పవన్ నేరుగా రంగంలోకి దిగారనీ చెబుతున్నారు. నాదెండ్ల కావాలనే బియ్యం అక్రమ రవాణాపై సాచివేతగా ఉన్నారని అనుమానించడం వల్లనే పవన్ నేరుగా కార్యరంగంలోకి దిగారని సమాచారం. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాలో కొందరు టిడిపి నేతల ప్రమేయం కూడా ఉందని, వారికి నాదెండ్ల పరోక్షంగా సహకరిస్తున్నారన్న అనుమానం పవన్‌లో ఉందని జనసేన పార్టీలో చర్చ సాగుతోంది. ఇదిలా ఉండగా, వాటాలు కుదరకనే పవన్ కాకినాడకు వెళ్లారన్న ఆరోపణలు ఇటు జనసేనలో ఒక గ్రూపు నుంచి అటు టిడిపి నుంచి వస్తున్నాయి. మొత్తానికి బియ్యం అక్రమ రవాణా జనసేన ముఖ్య నేతల్లో తీవ్ర విభేదాలకు కారణమైందన్న వాదనలు బయలుదేరాయి. ఉడిఎస్ బియ్యం అక్రమ రవాణాకు కొందరు టిడిపి మంత్రుల అండదండలున్నాయని సమాచారం. తమ వారిని రక్షించుకునేందుకు జనసేన మంత్రుల మధ్య నెలకొన్న విభేదాలను వ్యూహాత్మకంగా ఉపయోగ పెట్టుకుంటున్నట్లు టిడిపి, జనసేన పార్టీల్లో చర్చించుకుంటున్నారు. అందుకే కేబినెట్ సబ్ కమిటీ సమీక్షలకే పరిమితమవుతోందని, ఇప్పటి వరకు ఎలాంటి నిర్దిష్ట చర్యలకు, దర్యాప్తునకు నిర్ణయాలు జరగలేదని చెబుతున్నారు. ఇదిలా ఉండగా, కొన్నేళ్లుగా కాకినాడ పోర్టును నడిపిస్తున్న ఓ వైసిపి కీలక నేత, ఆయన కుటుంబం జనసేన, టిడిపి ఎత్తులను తమకనుకూలంగా మార్చుకుంటున్నారని సమాచారం. రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసే రైస్ మిల్లర్ల, మాఫియా నెట్ వర్క్ చాలా మట్టుకు కూటమి కనుసన్నల్లోనే ఉందని, వాళ్లని వాళ్లు రక్షించుకునేందుకు ప్రయత్నిస్తారు కాబట్టి మధ్యలో తనకేం కాదని, తాను సులభంగా కేసుల నుంచి బయట పడవచ్చున్న ఆలోచనతో అందుకనుగుణంగా చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది.



రాజకీయ పార్టీలు అన్నీ ఒకేలా వ్యవహరిస్తాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓ మాట? అధికారం రాగానే మరో మాట. ఇది వాటి సహజ స్వభావం. పార్లమెంట్ సమావేశాలు అందుకు ఉదాహరణ. పార్లమెంట్ ని స్తంభింపజేయడం ప్రజాస్వామ్య రూపమేనని ఒకప్పుడు వాదించిన బిజెపి నేతలు ఇప్పుడు అదే పని చేస్తున్న ప్రతిపక్షంపై మండిపడుతున్నారు. ప్రతిపక్షాల నిరసన పార్లమెంట్ 'హైజాకింగ్' అట.

వేస్తూ పార్లమెంట్ కార్యకలాపాలను స్తంభింపజేయడానికి ఏ రూపంలో ప్రయత్నించినప్పటికీ అది దేశాభివృద్ధిని అడ్డుకోవడానికి జరిపే కుట్రగానే భావించాలంటూ వితండవాదం మొదలు పెట్టారు. ఇక అంగీకరించారు. నిర్భయ సామూహిక అత్యాచార ఘటనపై కూడా రోజుల తరబడి చర్చ సాగింది. ఈ చర్చల కారణంగానే లైంగిక దాడి విషయంలో కొత్త చట్టం వచ్చింది. అయితే ఇప్పుడు కాషాయ పార్టీ



# నాడు వారు...నేడు వీరు ..ప్రశ్నిస్తే ఎదురుదాడులు

ఈ మాట స్వయంగా ప్రధాని అన్నారు. అప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన నిరసన ఇప్పుడు పార్లమెంటును హైజాక్ చేయడం ఎలా అవుతుందో బీజేపీ నేతలే చెప్పాలి. తన సొంత రాజకీయ సందేశాలు ఇవ్వడానికి బిజెపి నాయకులు పార్లమెంటును వేదికగా ఉపయోగించు కుంటున్నారు. బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంపై ప్రతిపక్ష బిజెపి సభ్యులు పార్లమెంట్ సమావేశాలను స్తంభింపజేయడాన్ని 2012 సెప్టెంబరులో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ తప్పుపట్టారు. దీనిపై బిజెపి సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ స్పందిస్తూ పార్లమెంట్ సమావేశాలను సాగనీయకపోవడం కూడా ప్రజాస్వామ్య రూపమేనని బదులిచ్చారు. యుపిఎ-2 ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు వచ్చాయని, అందుకే సభలో ఆందోళన చేస్తున్నా మని ఆమె తెలిపారు. ఇది జరిగి ఓ సంవత్సరం గడిచింది. పార్లమెంటరీ నిబంధనలను ఉల్లంఘిం చారంటూ 20 మంది బిజెపి, తెలుగుదేశం సభ్యులను హౌస్ బులెటిన్‌లో ప్రస్తావించినందుకు బిజెపి ఎగువ సభలో నిరసన తెలిపి, ఆ తర్వాత వాకౌట్ చేసింది. దీనిని సీనియర్ నేత అరుణ్ జైట్లీ సమర్థించుకున్నారు. ఆందోళన చేసిన అధికార పక్ష సభ్యులను వదిలేసి కేవలం ప్రతిపక్ష సభ్యులను మాత్రమే శిక్షించారని ఆయన మండిపడ్డారు. ఘటనలు జరిగి దశాబ్ద కాలం అయింది. ఇప్పుడు పార్లమెంట్ లో స్థానాలు మారాయి. అటు వారు ఇటు, ఇటు వారు అటు అయ్యారు. ప్రధా ని నరేంద్ర మోడీ ఆనాటి పార్టీ నేతల మాటలు మరచిపోయారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో ప్రతిపక్షాల నిరసన 'హైజాకిం గ్'కు ఓ రూపమని వ్యాఖ్యానించారు. 'ప్రజలు తిరస్కరించిన కొందరు వ్యక్తులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం విచ్ఛిన్నకర ఎత్తుగడల ద్వారా పార్లమెంటుపై నియంత్రణకు నిరంతరం ప్రయ త్నిస్తున్నారు' అని విమర్శించారు. అప్పటి నుండి ఆయన మద్దతుదారులు, ఇతర బిజెపి నేతలు ఆయన మాటలను తరచూ వ్లలె కార్పొరేట్ మీడియా కూడా ప్రధాని వ్యాఖ్యలను వెనకేసుకొచ్చింది. కొన్ని అంశాలపై చర్చ జరగాలన్న ప్రతిపక్ష సభ్యుల డిమాండ్ నుండి ప్రజల దృష్టిని మరలించేందుకు అది ప్రయత్నిస్తోంది కూడా. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యుల మధ్య నెలకొన్న వివాదానికి అదానీ కేంద్ర బిందువయ్యారు. ఆయనపై మోసం, ముడుపు ల ఆరోపణలు మోపుతూ న్యూయార్క్ కోర్టులో ఛార్జిషీటు దాఖలైంది. కేంద్ర ప్రభుత్వానికి, అదానీ గ్రూపునకు మధ్య ఉన్న సంబంధాలపై కాంగ్రెస్‌తో పాటు అనేక ఇతర ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై చట్టసభలో చర్చించాలని ఆ పార్టీలు కోరుతుంటే ప్రభుత్వం ససేమిరా అంటోంది. ఘర్షణలతో అట్టుడికిపోతున్న మణిపూర్‌పై కూడా చర్చించాల్సి ఉన్నదని ప్రతిపక్షాలు అడుగుతుంటే అందుకు కూడా ప్రభుత్వం అంగీకరించడం లేదు. దీంతో సభ నుండి వాకౌట్ చేయడమో లేదా సభను బహిష్కరించడమో తప్ప ప్రతిపక్షాలకు వేరే మార్గం లేకుండా పోతోంది. రూల్ 267 కింద ప్రతిపక్షాలు అసాధారణ రీతిలో నోటీసులు అందించారు. లిస్టింగ్ అయిన సభా కార్యక్రమాలను ఆపేసి, అత్యవసర అంశాలపై చర్చకు పట్టుపట్టడానికి ఈ రూల్‌ను ప్రతిపక్షాలు వాడుకుంటాయి. సభా కార్యకలాపాలు నిలిచిపోవడానికి ప్రతిపక్షాలే బాధ్యత వహించాలని కార్పొరేట్ మీడియా నిందిస్తోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండానే ముగిసిపోతాయేమోనని అది ఆందోళన వ్యక్తం చేస్తోంది. రూల్ 267 కింద చర్చకు లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ నిరాకరించారు. మణిపూర్ హింస, వరదల బారినపడి నష్టపోయిన వాయనాడ్‌కు ప్రత్యేక సాయం, బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న హింసపై కూడా చర్చ జరగాలని ప్రతిపక్షాలు కోరగా ప్రభుత్వం విముఖత చూపుతోంది. 2012లో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష బిజెపి డిమాండ్ మేరకు బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంపై చర్చించేందుకు మాత్రం పార్లమెంటును తన రాజకీయ సందేశాల కోసం వాడుకుంటోంది. సభలో చర్చల సమయంలో

హిందీని ప్రధాన భాషగా రుద్దేందుకు ఆ పార్టీ ప్రయత్నించింది. ఇరువురు సభాపతులు తటస్థ పరిశీలకుల మాదిరిగా కాకుండా బిజెపి ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేసే ప్రతిపక్ష నేతల మైక్రోఫోన్లను కట్ చేస్తున్నారు. గత దశాబ్ద కాలంగా సభా కార్యకలాపాలు ఏకపక్షంగానే సాగుతున్నాయి. ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తుంటే వారిని సభ నుండి బహిష్కరిస్తున్న ఉదంతాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. హిందూత్వ ప్రచార చిత్రం 'ది సబర్మతి రిపోర్ట్'ను వీక్షించేందుకు మోడీ, ఆయన క్యాబినెట్ సహచరులు ఇటీవల పార్లమెంట్ గ్రంథాలయాన్ని వేదికగా మార్చేశారు. గడచిన రెండు ప్రభుత్వాల పాలనలోనూ ప్రధాని మోడీ పార్లమెంటుకు వచ్చిన సందర్భాలు చాలా అరుదు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు

తెలిపే తీర్మానంపై సభలో జరిగిన చర్చకు ఇచ్చిన సమాధానాన్ని కూడా ఆయన ఎన్నికల ప్రచారంగా మార్చేశారు. పార్లమెంటులో ప్రతిపక్షం లేవనెత్తిన ప్రశ్నలపై ప్రభుత్వ వైఖరిని ఆయన స్పష్టం చేయలేదు. ఒకవేళ ప్రభుత్వం వైపు నుండి సమాధానాలు వచ్చినా అవి సాదాసీదాగా, దాటవేసే రీతిలో ఉంటున్నాయి. సభలో చర్చ జరపకుండానే అనేక బిల్లులను ప్రభుత్వం ఆమోదింపజేసుకుంది. బిల్లుల ప్రతులు తమకు అందలేదని, ముసాయిదాల అధ్యయనానికి తమకు తగిన సమయం ఇవ్వలేదని ప్రతిపక్షం తరచూ ఫిర్యాదు చేసింది. ప్రతిపక్ష ఎంపీలను ప్రజలు తిరస్కరించారంటూ మోడీ చేసిన ప్రకటన వారి పాత్రను తక్కువ చేసి చూపడమే అవుతుంది. వాస్తవానికి ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించింది ప్రతిపక్షాలను కాదు? బిజెపినే. భారత ప్రజాస్వామ్యంపై వ్యక్తమవుతున్న ఆందోళనకు పార్లమెంట్ 'హైజాకింగే' నిజమైన

కారణమైతే అందుకు ఎవరిని నిందించాలో అందరికీ తెలిసిందే.

(ఆధ్యాత్మిక చింతన)

## సంక్రాంతికి సన్నబియ్యం ఇచ్చేనా?


తెలంగాణలో సన్నబియ్య ఆశలు సన్నగిల్లినట్టేనా? సంక్రాంతి నుంచి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పలు సందర్భాల్లో ప్రకటించారు. కానీ ప్రకటనలకు అనుగుణంగా పని మాత్రం కావడం లేదని సమాచారం. సన్నబియ్యం పంపిణీకి పౌరసరఫరాలశాఖ కనీస చర్యలు కూడా ప్రారంభించలేదని తెలుస్తున్నది. మంత్రులు ఇచ్చిన హామీ ప్రకారం సన్న బియ్యం పంపిణీకి మరో నెల రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. కానీ ఇప్పటివరకు సన్న బియ్యం అస్సలే సేకరించలేదు. మరో ఆరు నెలలకు అవసరమైన దొడ్డు బియ్యం సేకరణ కోసం అధికారులు మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఇప్పట్లో సన్న బియ్యం పంపిణీ లేనట్లేనా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

న్న బియ్యం పంపిణీపై ప్రభుత్వ పెద్దల ఆలోచన బెడిసికొట్టిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. సన్న ధాన్యానికి బోన స్ ఇస్తున్నందున అధిక విస్తీర్ణంలో సన్నాలు సాగవుతాయని, వాటి ద్వారా సన్న బియ్యం ఇవ్వొచ్చని ఆలోచించినట్టు తెలుస్తున్నది. ఇందుకు విరుద్ధంగా పౌరసరఫరాల సంస్థకు సన్నాలు రాకపోవడంపై అధికారుల్లో అంతర్మథనం మొదలైంది. వాస్తవానికి సన్న బి య్యం పంపిణీకి ఏటా 24లక్షల టన్నుల బి య్యం, 36లక్షల టన్నుల ధాన్యం అవసరం. కానీ ఇప్పటివరకు సివిల్ సైప్లై సంస్థ 10 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. ఇంకో 5లక్షల టన్నులు రావొచ్చని అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన మరో 20 లక్షల టన్నుల ధాన్యం తక్కువ పడుతున్నది. ఇంత భారీస్థాయిలో సన్న బియ్యాన్ని బయట కొనుగోలు చేసి పంపిణీ చేస్తే సివిల్ సైప్లైపై భారీ ఆర్థిక భారం పడుతుంది. ఈ నేపథ్యంలో రేషన్‌లో సన్న బియ్యం పంపిణీ వాయిదా వేసినట్టు తెలుస్తోంది.

**వే**ములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖల మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా దుష్ప్రచారం జరిగిందంటూ, ప్రచారంలో ఉన్న వార్తలను ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు సమర్పించిన కోడెల సంఖ్య పెరుగుతుండటంతో కోడెల నిర్వహణ భారంగా మారి చాలా కోడెలు మరణించిన విషయాన్ని మంత్రి కొండా సురేఖ గుర్తు చేశారు. ఈ క్రమంలో భక్తుల విన్నపాల మేరకు మొక్కుల రూపంలో భక్తులు సమర్పించిన కోడెల నిర్వహణ నిమిత్తం విధివిధానాలను రూపొందించేందుకు ఆరు నెలల క్రితం మే నెలలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, వేములవాడ ఆలయ ఈవో కన్వీనర్ గా, పలువురు ఇతర సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటి మార్గదర్శకాలను రూపొందించినట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ మేరకు జీవో విడుదల చేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ మార్గదర్శకాల ప్రకారం పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, సంబంధిత మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ధ్రువీకరణ పత్రం వుంటేనే పంపిణీ చేస్తున్నట్లు మంత్రి సురేఖ గుర్తు చేశారు. ధ్రువీకరణ పత్రాలు నిబంధనలకు అనుగుణంగా వుంటేనే ఒక రైతుకు రెండు కోడెల చొప్పున మాత్రమే ఇస్తున్న విషయాన్ని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం

వచ్చాక కోడెల సంరక్షణ కోసం గోశాలలో సిసి ఫ్లోరింగ్, సరిపడా షెడ్లు, తాగునీటి వసతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మంత్రి సురేఖ వివరించారు. మూగజీవాల పై తమ ప్రభుత్వానికున్న శ్రద్ధ అటువంటిది అన్నారు. ఎంతో నిబద్ధతతో గోశాలల నిర్వహణ, గోవుల సంరక్షణను చేపడుతున్న పరిస్థితుల్లో కోడెలను అక్రమంగా విక్రయించారని వచ్చిన వదంతులను మంత్రి కొండా సురేఖ కొట్టి పారేశారు. సాధారణంగా తన వద్దకు వచ్చే దరఖాస్తులను పరిశీలించాలని సంబంధింత అధికారులకు సూచిస్తుంటామని, కోడెల పంపిణీకి సంబంధించి వచ్చిన దరఖాస్తులను అదే విధంగా పంపించామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. దేవస్థానం అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే రైతులకు కోడెలను పంపిణీ చేసారని మంత్రి పునరుద్ఘాటించారు. ఇందులో ఎలాంటి

## నిబంధనల ప్రకారం కోడెల పంపిణీ



అవకతవకలు, అక్రమాలు జరగలేదని మంత్రి కొండా సురేఖ తేల్చి చెప్పారు. వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానంలోని ప్రతి కోడెకు శాశ్వతమైన ట్యాగ్ వుంటుందని, అటువంటి ట్యాగ్ లున్న కోడెలు ఎక్కడా పట్టుబడలేదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి నిజానిజాలను వెల్లడిస్తూ నిన్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఈవో స్పష్టతనిచ్చిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నదని అవాస్తవ ప్రచారం చేస్తూ, సమాజంలో అశాంతిని సృష్టించే అసాంఘిక శక్తులను వెలికితీసి, చట్టపరంగా చర్యలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకం

**ఎస్సీ వర్గీకరణను విస్మరిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పతనం ఖాయం. మెక్కా సాయి మాదిగ ఎంఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు**

**బాన్సువాడ క్రైమ్ మిర్రర్ న్యూస్ :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గ కేంద్రంలో మాదిగ స్టూడెంట్ ఫెడరషన్ సాయి మాదిగ మాట్లాడుతూ....1965 లోనే ఎస్సీ రిజర్వేషన్లు ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు అందడం లేదని,ఎస్సీ వర్గీకరణ చేయాలని లోకూర్ కమిటీ కాంగ్రెస్ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తే దాని చెత్తబుట్టలో పడేసి సామాజిక న్యాయాన్ని అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని.మాదిగలు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తే పది ఏళ్ళు దేశంలో అధికారంలో ఉండి కూడా పట్టించుకోలేదని అన్నారు.ఇప్పటికి సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలే చేసుకోవచ్చని తీర్పు ఇస్తే ఆ తీర్పును కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ అమలు చేయలేదని అన్నారు.కాంగ్రెస్ డీఎన్ఏ లోనే సామాజిక న్యాయ వ్యతిరేకత ఉందని.ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలో ముందుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటిస్తే కాంగ్రెస్ అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసి ఎస్సీ వర్గీకరణ మీద ముందుకు వెళ్లకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నియంత్రించిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి మాలలను నెత్తి మీదకు ఎత్తుకొని మాదిగ జాతిని తన పాదాల కింద అణచివేసిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఏ మాత్రం నిజాయితీ ఉన్నా సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకువచ్చి సామాజిక న్యాయం పట్ల తన చిత్తశుద్దిని చాటుకోవాలని,ఎస్సీ వర్గీకరణను అమలు చేయనంత వరకు కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం గురించే చెప్పే ఊకదంపుడు ఉపన్యాసాలను ప్రజలు నమ్మరు అని అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణను అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ ప్రజలు మరో పోరాటానికి



సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అందుకోసం ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి మండల,గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## అర్జిదారుల సమస్యలకు నేరుగా స్పందించిన ఎస్పీ



**నల్గొండ, క్రైమ్ మిర్రర్:** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



## మండల స్థాయి బయోసైన్స్ టాలెంట్ టెస్ట్ లో విద్యార్థుల విశేష ప్రతిభ

**మండల విద్యాధికారి జి గురువారావు**

**చౌటుప్పల్ :**చౌటుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి బయోసైన్స్ టాలెంట్ టెస్ట్ లో మొదటి స్థానంలో ఎం భవాని జడ్పిహెచ్ఎస్ చౌటుప్పల్ నుండి, ద్వితీయ స్థానంలో బి హేమ గురుకుల పాఠశాల చౌటుప్పల్ నుండి సాధించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి జి గురువారావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శివ కుమార్, తెలంగాణ బయోసైన్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె బాణాల జయరాజ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగోజిగూడెం ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాస్, తెలంగాణ బయోసైన్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి పి విజయ్ ప్రతాప్, తెలంగాణ బయోసైన్స్ ఫోరం మండల అధ్యక్షులు జి భాస్కర్, నిమ్మల సత్తయ్య, కే వాణి, వి అరుణ, వెంకట్, రమేష్, తదితర బయోసైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



**క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ :** తెలంగాణ రాష్ట్ర కృషికి మద్దతుగా నిలిచిన ఏఐసీసీ మాజి అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినాన్ని మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహించింది. పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రాజీవ్ భవన్‌లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.కాంగ్రెస్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరిన నాయకులు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు సోనియా గాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర హామీని నెరవేర్చడం ద్వారా తన మాట నిలబెట్టుకుని దేశ రాజకీయాల్లో తల్లి వంటి పాత్ర పోషించారని కొనియాడారు.అనంతరం వారు కేసీఆర్ ప్రభుత్వ పాలనను విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్ రేటు తగ్గింపు, రైతుల రుణమాఫీ,నిరుద్యోగుల ఉపాధి వంటి వాగ్దానాలను అమలు చేస్తూ తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని అన్నారు.కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, చిలుకూరి బాలకృష్ణ, గాయం ఉపేందర్ రెడ్డి ,పొదిల శ్రీనివాస్, సీనియర్ నాయకులు పి.రాంలింగయ్య, మహబూబ్ అలీ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు బసవయ్య గౌడ్, పైడిమర్రి నరసింహారావు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సలీం, ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు ఆరిఫ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు హజార్, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ వార్డ్ ఇన్చార్జిలు, యువజన కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ వివిధ వార్డులు, గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.


## సర్పంచుల ముందస్తూ అరస్టు..!



**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్) :** గొల్లపల్లి మండలసర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ చలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా ముందస్తు గా అరెస్టులో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గొల్లపల్లి మండల సర్పంచ్ పోరం అధ్యక్షుల ను అరెస్టు చేసిన గొల్లపల్లి పోలీసులు

## సెస్ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

**- సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి.**



**ముస్తాబాద్ :**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ఆధ్వర్యం లో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు, రైతులు ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మండలంలోని, గ్రామాలలోని ,గృహలోకాని, వ్యవసాయ లో గానీ ప్రతి ఒక్కరు విద్యుత్ సమస్యలు ఉంటే తెలుపాలని వాటి పరిష్కారం కొరకు మీయొక్క అర్జీలను ప్రతి సోమవారం ఉదయం 10 గంటల 30 నిముషాల నుండి, మధ్యాహ్నం 1 గంటల వరకు స్వీకరించబడును అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,ఏఈ విష్ణు తేజ, సెస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సీసీఆర్ అధ్వర్యంలో అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం




**కామారెడ్డి క్రైమ్ మిర్రర్ న్యూస్ :**ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న జరుపుకొనే అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవన్ని పురస్కరించుకొని అవినీతికి వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించడానికి ఉమ్మడి జిల్లా సీసీఆర్ సభ్యులు సోమవారం నిజామాబాద్ అవినీతి నిరోధక శాఖ ఏసీబీను కలిశారు.నిజామాబాద్ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఏసీబీకి పట్టుబడిన వారిని టర్మినేషన్ చేసి,పింఛన్ రాకుండా చట్టాన్ని చేయాలని,ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద ఏసీబీ అధికారుల వివరాలతో కూడిన బోర్డులు అమర్చాలని వినతి పత్రన్ని,కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఉమ్మడి నిజామాబాదు జిల్లా ప్రతినిధులు షేక్ ముజీబ్ ఆధ్వర్యంలో ఏసీబీ డీఎస్పీకి ఇవ్వడం జరిగింది.ఈ వినతి పత్రం అందుకున్న తర్వాత ఏసీబీ డీఎస్పీ మాట్లాడుతూ...సమాజంలో జరుగుతున్న అవినీతికి వ్యతిరేకంగా ప్రతి ఒక్క పౌరుడు పోరాడాలని ఎక్కడైనా అవినీతి జరిగితే ఏసీబీ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1064 మరియు 9154388950 పై ఫోన్ చేసి సమాచారాన్ని ధైర్యంగా అందించాలని పిలుపునిచ్చారు.అవినీతికి వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిసిఆర్ సంస్థకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీసీఆర్ మొహమ్మద్ కరీముద్దీన్,స్టేట్ సెక్రెటరీ మరియు జోనల్ ఇన్చార్జి నార్త్ తెలంగాణ జోన్ -1 ప్రతినిధులు షేక్ ముజీబ్,మిర్జాపురం రామకృష్ణ, యూసఫ్ ఉద్దీన్, నయీమ్ ఖాన్ బిచ్కుంద, బి.సాయిలు,కే.సుమన,దేకొండ నరేందర్, పాల్గొన్నారు.

## అవినీతి రహిత సమ సమాజ స్థాపనకు నడుం బిగించాలి.




**మంచిర్యాల ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** అవినీతి రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని విజిలెన్స్, యాంటి కరప్షన్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ రాజలింగు మోతే అన్నారు. సోమవారం అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినోత్సవం సందర్భంగా విజిలెన్స్ యాంటీ కరప్షన్ కౌన్సిల్ విభాగం సోషల్ డిటెక్టివ్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆడెపు సురెంధర్ అధ్యక్షతన స్టాప్ కరప్షన్ వాల్ పోస్టర్ ను జిల్లా కేంద్రంలోకౌన్సిల్ చైర్మన్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అవినీతిని పూర్తిస్థాయిలో నిర్మూలించడం సాధ్యమేనని,టెక్నాలజీ అభివృద్ధి చెందుతుండడంతో కొన్ని రంగాల్లో లంచగొండితనం తగ్గింది అని అన్నారు. మరికొన్ని రంగాల్లో అవినీతి కొనసాగుతుందన్నారు.పూర్తిస్థాయిలో టెక్నాలజీ అందుబాటులోకి వస్తే, లంచగొండితనం తగ్గుతుందన్నారు. కొన్ని శాఖల్లో ఇవ్వకుండా పనులు కావడం లేదని, దీన్ని రూపుమాపాలంటే ఆలోచించి సరైన పద్ధతులను ప్రభుత్వాలు ప్రవేశపెట్టాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు కాగితవు సునీల్, నడిపెల్లి సునీల్ రావు, ఎగుడ తిరుపతి, హనుమండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత భూములను అటవి శాఖకి కేటహించటాన్ని నిలుపుదల చేయాలి..!

**కుంరం భీం యువజన సంఘం అధ్యక్షులు పెంద్రం హన్మంత్**

**మంచిర్యాల ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మంచిర్యాల జిల్లాకాసిపేట మండలంలోనిఏజెన్సీ ప్రాంతమైన రొట్టపెల్లి గ్రామపంచాయతీ పరిధి లోని భూములను, , గ్రామ సభలు నిర్వహించకుండా, అటవీ శాఖకు ఇచ్చేవిదంగా చేస్తున్న చర్యలను వెంటనే ఆపివేయలని కుంరం భీం యువజన సంఘం నాయకులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేసినట్టు మీడియాతో తెలిపారు, ఏజెన్సీ ప్రాంత హక్కులు పీసా చట్టం 1/70 ఉల్లంఘించి గ్రామ సభలు ఏర్పాటు చేయకుండా ఎలాంటి అనుమతులు లేకుండా ఈ ప్రాంత భూములను అటవీ శాఖకు ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి అని ఆరోపించారు, .అటవీ శాఖకు ఈ భూములు ఇచ్చినట్లైతే ఈ ప్రాంత ప్రజలకు, ఆవులకు, మేకలకు అనేక రకాలైన ఇబ్బందులు ఎదురౌతాయన్నారు. అంతే కాకుండా గ్రామ పంచాయితీకి రాబోయే రోజుల్లో ఆదాయం కూడా తగ్గే అవకాశం ఉంటుందన్నారు.కావున కంపెనీ గూర్చి ఆలోసించకుండా గిరిజన ప్రజల గురించి ఆలోసించి, ఏజెన్సీ ప్రాంత హక్కులను కాపాడుతూ, ఎలాంటి అనుమతులు జారిచేయకుండా ఈ ప్రాంత భూములను అటవీ శాఖకు ఇవ్వకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజవాణిలో కోరినట్లు కుంరం భీం యువజన సంఘం నాయకులు



తెలిపారు.ఈ కార్యక్రమంలో కుంరం భీం యువజన సంఘంఅధ్యక్షుడు పెంద్రం హన్మంత్,ఉపాధ్యక్షులు, కోవ వినోద్,టేకం శ్రీనివాస్, కోశాధికారి ఆత్రం నాగరాజు, నాయకులు చిక్రం రామ్ దాస్, కుర్సింగ జలపతి, టేకం ఎర్రయ్య,చిక్రం లక్ష్మణ్,ఆడ జంగు,పెంద్రం మారుతి తదితరులు పాల్గొన్నారు.

## వి కింగ్ యూత్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రానికి కుర్చీల పంపిణీ..!

**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్)** గొల్లపల్లి మండల తిరుమలాపూర్ గ్రామం అంగన్వాడీ బడినీ ఆకట్టుకునే ల పిల్లలకు 20 కుర్చీలు, సీలింగ్ ఫ్యాన్ అందించారు ఈ సందర్భంగా వడ్డెర కాలనీ వి కింగ్ యూత్ వారు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ కు సహకారం అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఇలాంటి అంగన్వాడి సెంటర్లకు ప్రభుత్వ సహకారాలతో పాటు, దాతల సహకారం కూడా తప్పనిసరి అన్నారు. అంగన్వాడి సెంటర్లకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా మరింత ముందుకు వెళ్తామని అన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 మంగళవారం 10-12-2024

# నాటి ఉద్యమ స్ఫూర్తితో కాంగ్రెస్‌ను భూస్థాపితం చేద్దాం...!!

**నవాబ్ పేట్ ఉద్యమకారులకు ఘనంగా సన్మానం...!**
**ఏమున్నది గర్వకారణం..? పాలన సమస్తం..ప్రజాపీడన పరాయణత్వం...!**
**బీఆర్ఎస్ నవాబ్ పేట్ మండలాధ్యక్షులు దయాకర్ రెడ్డి...!**



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** మహోజ్వల ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు,స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజు డిసెంబర్ 9 అని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు దయాకర్ రెడ్డి అన్నారు.సోమవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం తిమ్మారెడ్డిపల్లి గేట్ సమీపంలో గల ఉద్యమకారుడు అమరుడు మహేందర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు ప్రస్తుత మండల ప్రధాన సలహాదారులు విజయ్ కుమార్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత కుమార్,మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ గౌస్ లను మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి ఘనంగా శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా మండలాధ్యక్షులు మాట్లాడుతూ ప్రజలు ఉద్యమ స్ఫూర్తి చూపకుంటే తెలంగాణ వచ్చేది కాదని అన్నారు.కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో..' అని చావునోట్లో తలపెట్టిన సంకల్పానికి దేశ రాజకీయ వ్యవస్థ దిగివచ్చిన రోజని చెప్పారు. తెలంగాణ చరిత్రలో నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన లేదని స్పష్టం చేశారు. ఈ కీలక మలుపు లేకపోతే జూన్ 2 గెలుపు లేనే లేదన్నారు.కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షకు మద్దతుగా ఎంతో మంది విద్యార్థులు, ఉద్యమకారులు, ఉద్యోగులు అండగా నిలబడ్డరని చెప్పారు.పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఏ పార్టీ కార్యకర్తపై తప్పుడు కేసులు మోపలేదని, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిపక్షాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి అధికారం పొందిందని, అప్పుడే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని పేర్కొన్నారు. అందుకే స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందని అన్నారు.ముందుగా ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని వివరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులుగా మందుల విజయ్ కుమార్,మహమ్మద్ గౌస్, వర్కింగ్ ప్రెసిడెంట్స్ గణపురం శాంతకుమార్,వడ్ల పురుషోత్తం చారి,ఉపాధ్యక్షులు దాస్ గౌడ్,కార్యదర్శులుమహేష్, శేఖర్,కార్యనిర్వాహక కార్యదర్శి మాణిక్ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, బీసీ సెల్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్,యువజన విభాగ అధ్యక్షులు సంతోష్ రెడ్డి,సోషల్ మీడియా అధ్యక్షులు తలారి శేఖర్, ప్రధాన కార్యదర్శి కుమార్, విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**౨-సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:**ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించి, వారి పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు.చిట్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సోమవారం నాడు ఆశా వర్కర్లతో కలిసి మెడికల్ ఆఫీసర్ ఈసం వెంకటేశ్వర్లు,సత్య నరేష్ లకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల నుండి ఆశా వర్కర్లకు పల్స్ పోలియో, ఎల్ సి డి సి సర్వే వంటి బిల్లుల బకాయిలు ఇవ్వకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.పాత బిల్లులు ఇవ్వకుండా లెప్రసీ సర్వే చేయాలని ఆశా వర్కర్ల పై ప్రభుత్వం ఒత్తిడి చేయడం సరికాదని అన్నారు.ఆశా వర్కర్స్ కు నెలకు రూ,18000/- లు ఫిక్స్ డ్ వేతనం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ (సిఐటియు) చిట్యాల మండల నాయకులు జయమ్మ,పోశబోయిన సైదమ్మ,పుష్పలత, భాగ్యమ్మ, లక్ష్మి, రేణుక,నీరజ,జయ,పద్మ లత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**తుర్కపల్లి డిసెంబర్ 09 (క్రైమ్ మిర్రర్):** తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష, 60 సంవత్సరాల పోరాటాన్ని గుర్తు పెట్టుకొని తెలంగాణ ప్రజల ఆకాంక్ష, ఆత్మ గౌరవాన్ని గుండెల్లో పెట్టుకొని తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టు నాయక్, సీనియర్ నాయకులు ఎలగల రాజయ్య, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ వెంకటేష్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు రామగుని వెంకటేష్, మాజీ సర్పంచ్ సోమొల్ల వెంకటేష్, మండల ఉపాధ్యక్షుడు సుదర్శన్, సేవాదళ్ అధ్యక్షుడు పాముల రాజు, ఆలేరు ఎంఎస్ యు ఐ ప్రెసిడెంట్ నిఖిల్ గౌడ్, ఆలేరు యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్, మండల యూత్ ప్రెసిడెంట్ వల్లపు రమేష్,మండల ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్,ఉప సర్పంచ్ సముద్రాల వెంకటేష్,నాయకులు ధనవత్ సురేందర్ నాయక్,బాలు యాదవ్,శ్రీను నాయక్,బాబు,నరేష్,కారణకర్ రెడ్డి,తిరుపతి, బొల్లారం జగదీష్, చాలా కరుణాకర్ రెడ్డిపాల్గొన్నారు.

## నూతన కార్యవర్గ అభినందన సభ

**తుర్కపల్లి డిసెంబర్ 09(క్రైమ్ మిర్రర్):** తుర్కపల్లి మండల వీర శైవ లింగాయత్ నూతన కమిటీ కార్యవర్గ అభినందన సభను ములకలపల్లి గ్రామంలోని మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకటాల సోమేశ్వర్ ,యాదాద్రి భువనగిరి జిల్లా అడక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు జెలుగు అడివప్ప, మహిళా అధ్యక్షురాలు మాధురి, ఉపాధ్యక్షులు మహదేవుని బాల లింగం ,కార్యదర్శి ఇమ్మడి మల్లప్ప ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మహదేవుని ప్రభులింగం, అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్, కోశాధికారి కడియాల అశోక్, జనరల్ సెక్రటరీ ఇమ్మడి సంతోష్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ ఇమ్మడి రాజశేఖర్ సలహా కమిటీ సభ్యులు సుంకర కుమార్, ఇమ్మడి శంకరప్ప , గంధం నాగరాజు, ఉప్పు శేఖర్, కడియాల కుమార్, ఉమ్మడి కుమార్, గాజుల శివ, మహిళ సభ్యులు ఇమ్మడి రాధా, నాగమణి పాల్గొన్నారు

## జనసేన పార్టీ లోకి కార్పొరేటర్ మంచికట్ల దయాకర్

**గోదావరిఖని టౌన్ డిసెంబర్ 9 (క్రైమ్ మిర్రర్):** జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి ఆర్.కె. సాగర్ సూచనల మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు రావుల మధు ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గం జనసేన ముఖ్య నాయకుల సమావేశం గోదావరిఖని లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి వివిధ పార్టీ నాయకులని జనసేన లోకి ఆహ్వానించేందుకు రామగుండం నియోజకవర్గం ప్రముఖ వ్యాపారవేత్త, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ కార్పోరేటర్,మంచికట్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, 2023వ సంవత్సరం శాసనసభ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంచికట్ల దయాకర్ ని జనసేన పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంచికట్ల దయాకర్ మాట్లాడుతూ తను చిరంజీవి కి వీరాభిమానిని, గతంలో ప్రజారాజ్యం లో పని చేసిన అనంతరం ఇండిపెండెంట్ అభ్యర్థిగా కార్పొరేటర్ గా పోటీ చేసి గెలిచి బిఆర్ఎస్ పార్టీ లోకి వెళ్లిన, ప్రస్తుతం జనసేన అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాలన విధానం , ప్రజల కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలు తనను ఆకర్షించాయి. అందుకు తను కూడా అదే బాటలో నడవాలని నిర్ణయించుకొని ఇటీవల కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ లో ఆర్ కె సాగర్ ని కలిసి చర్చించడం జరిగింది.ఆదివారం ముఖ్యులను కలవడం సంతోషంగా ఉంది.అని త్వరలో ఆర్ కె సాగర్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీ లో చేరుతానని తెలిపారు. అనంతరం రామగుండంలో జనసైనికుల సమావేశం ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం కోసం, ప్రజా సమస్యల పైన పోరాటం చేద్దాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో చిరంజీవి, నాగేందర్ ,కుమార్, సాయి కుమార్, సాగర్, నవీన్, రవి , అనిల్ , శేఖర్, శ్రీకాంత్ జనసైనికులు పాల్గొన్నారు.

# అయ్యో రామయ్యా..... నీ ప్రసాదం చెంత చెప్పులా.....

**ప్రసాదం కౌంటర్ దగ్గర పాదరక్షలు వదిలిన వాళ్లపై చర్యలు తీసుకోవాలి.**



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 9 (క్రైమ్ మిర్రర్ ) :** దక్షిణ అయో ధ్యగా ప్రఖ్యాత గాంచిన భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామిని దర్శించుకునేందుకు సుదూర ప్రాంతాల నుండి భక్తులు లక్షలాదిమంది వస్తుంటారు. భక్తులు స్వామివారి ప్రసాదాన్ని ఎంతో పవిత్రంగా భావించి కళ్ళకు అద్దుకొని స్వీకరించే ప్రసాదాలు విక్రయించే కౌంటర్ దగ్గర కొందరు అతి ఉత్సాహం చూపిస్తూ పాదరక్షలు వదిలేసి దేవాలయాన్ని అపవిత్రం చేస్తున్నారు. కొందరు క్రింది స్థాయి ఆలయ సిబ్బందే పాదరక్షకులు ప్రసాదం కౌంటర్ దగ్గర విడిచి వెళుతున్నారని భక్తులు మాట్లాడుకోవడం కోసమెరుపు. ఆదర్శంగా ఉండవలసిన ఆలయ సిబ్బందే ఆలయ ప్రతిష్టను భ్రష్ట పట్టిస్తున్నారని భక్తులు వాపోతున్నారు. ఆలయ ప్రతిష్టను భంగపరిచే వాళ్లపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవాలయ పరిసరా లలో పాదరక్షలు వదిలి అపవిత్రం చేస్తు న్నా వాళ్లపై అధికారులు ఎటువంటి చర్య లు తీసుకోవడంపై ఆగ్రహం వ్యక్తపరుస్తు న్నారు. ఇప్పటికైనా దేవాలయ అధికారులు దేవాలయ పరిసరాలను అపవిత్రం చేస్తున్న వాళ్ళను గుర్తించి మరల పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవా లని భక్తులు కోరుతున్నారు. లేని ఎడల భక్తుల ఆగ్రహానికి గురికావాల్సి ఉంటుం దని హెచ్చరిస్తున్నారు.

# ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసి కర్మయోగి సోనియా గాంధీ

**- మండల అధ్యక్షుడు పడాల రాములు**



**దౌల్తాబాద్,డిసెంబర్9(క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల రాములు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంపై సోనియాకు ఉన్న ప్రేమ ప్రత్యేకమైందని ప్రత్యేక తెలంగాణ కోసం 1969 నుండి జరిగిన అనేక ఉద్యమాలు,బలిదానాలను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ అయిన ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేస్తామని 2004లో కరీంనగర్ వేదికగా సోనియాగాంధీ హామీ ఇచ్చారన్నారు.ఇచ్చిన మాట ప్రకారం 2009 డిసెంబర్ 9న హెూం మంత్రి చిదంబరం ద్వారా తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రకటింపజేశారని అలా తెలంగాణ ప్రజల కలను నెరవేర్చడమే కాకుండా 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఆమె ఎనలేని కృషి చేశారని తెలంగాణ ప్రజలకు ఆమె తల్లితో సమానమని కొనియాడారు.కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం ప్రపంచానికే ఆదర్శమని అధికారం కోసం ఆమె రాజకీయాల్లోకి రాలేదన్నారు. రాజకీయ కుటుంబంలో ఉన్నా ఒక సాధారణ గృహిణిగానే పరిమితమైన ఆమెను విషాదకరమైన పరిస్థితులు రాజకీయాల్లోకి నడిపించాయని వార్డు మెంబర్ పదవిని త్యాగం చేయడానికి కూడా సిద్ధపడని నేటి రోజుల్లో మూడుసార్లు ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసి కర్మయోగిలా రెండు విడతలలో మొత్తం 22 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఆమె సేవలు అందించారన్నారు. లౌకికవాదానికి కట్టుబడుతూ కులం,మతం, ప్రాంతం,భాష ఇలా ఏ విషయంలోనూ వివక్ష చూపకుండా అన్ని వర్గాలను ఆదరించే నెహ్రూ%-%గాంధీ వారసత్వాన్ని సోనియా గాంధీతో పాటు రాహుల్ గాంధీ కొనసాగిస్తున్నారన్నారు. సెంటిమెంట్ పేరుతో పదేళ్ళ అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అధోగతిపాలు చేయడంతో, తెలంగాణ కోసం కొట్లాడింది ఇచ్చింది సోనియమ్మ నేతృత్వంలోని కాంగ్రెస్సే అని ప్రజలు విశ్వసించి తెలంగాణలో 2023లో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ఆర్గనైజింగ్ మాజీ సెక్రెటరీ కర్నాల శ్రీనివాసరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలాపురం కనకయ్య,మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారు లాలు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి బాల్ శేఖర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్,మత్స్యకార విభాగం మండల అధ్యక్షుడు మహేష్,నాయకులు పడాల మల్లేశం,ఆది వేణుగోపాల్,సంపత్ రెడ్డి, ఆంజనేయులుగౌడ్, ఆంజద్, ఎర్రయ్య, నర్సింలు, మల్లేశం,యూత్ కాంగ్రెస్ నాయకులు రామస్వామి, రవి నాయక్, మిద్దె బాబు,కృష్ణ,లింగం,శ్రీకాంత్ తదితరులున్నారు.



# జీవశాస్త్రం ద్వారా పిల్లల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొందుతాయి

**తుర్కపల్లి డిసెంబర్ 09** జీవశాస్త్రం ద్వారా పిల్లల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొం దుతాయని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్, మండల విద్యాధికారిని మాలతి అన్నారు. సోమవారం తెలంగాణ బయాలజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి జీవశాస్త్రం ప్రతిభ పరీక్షలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు టాలెంట్ టెస్ట్ పత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వం పెరిగి మరింత విషయ పరిజ్ఞానం పెంపొందుతుందని అన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను వినియోగించుకుని తన నైపుణ్యాన్ని ప్రదర్శించాలని కోరారు. ఇలాంటి ప్రతిభా పరీక్ష నిర్వహిస్తున్న జీవశాస్త్ర ఫోరం బాధ్యులను అభినందించారు. నిర్వహించిన ప్రతిభ పరీక్షలో ఇంగ్లీష్ మీడియం విభాగంలో వాసాలమర్రి కి చెందిన క్రాంతి ప్రథమ స్థానం, తుర్కపల్లి కి చెందిన ఉదయ్ కుమార్ ద్వితీయ స్థానంలో నిలిచారు. తెలుగు మీడియం విభాగంలో వీరారెడ్డి పల్లి కి చెందిన కీర్తన ప్రథమ స్థానం, దత్తాయ పల్లి కి చెందిన స్రవంతి, రేష్మ ,ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి బి ఎస్ ఎఫ్ రాష్ట్ర



శోభారాణి, ఉపాధ్యాయులు పెద్ది బిక్షమయ్య, సతీష్ కుమార్, దూదిపాల జ్యోతి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్ బాబు, రాజశేఖర్, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు





# ఆర్‌బీఐ కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా

### 26వ గవర్నర్‌గా నియామకం
### బుధవారం బాధ్యతల స్వీకారం
### నేడు శక్తికాంతదాస్ పదవీ విరమణ

న్యూఢిల్లీ: బ్యాంకింగ్ రెగ్యులేటర్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) 26వ గవర్నర్‌గా రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రాను ప్రభుత్వం నియమించింది. ఆయన పేరును కేబినెట్ నియామకాల కమిటీ ఖరారు చేసింది. బుధవారం మల్హోత్రా బాధ్యతలు స్వీకరిస్తారు. ఆయన పదవీ కాలం మూడేళ్లు. ప్రస్తుత గవర్నర్ శక్తికాంతదాస్ మంగళవారం పదవీ విరమణ చేస్తారు.

**అపార అనుభవం...**

56 సంవత్సరాల మల్హోత్రా కాన్పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) నుండి కంప్యూటర్ సైన్స్‌లో ఇంజనీరింగ్ పట్టభద్రుడయ్యారు. అమెరికాలోని ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయం నుంచి పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ పట్టా పొందారు. 1990 బ్యాచ్ రాజస్తాన్ కేడర్ ఐఏఎస్ అధికారిగా ఎంపికయ్యారు. 33 సంవత్సరాలకు పైగా తన కెరీర్‌లో విద్యుత్, ఫైనాన్స్, పన్నులు, సమాచార సాంకేతికత, గనులుసహా పలు రంగాలలో కీలక బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఆర్థిక మంత్రిత్వ శాఖలో కార్యదర్శి (రెవెన్యూ)గా కీలక బాధ్యతల్లో ఉన్నారు. ఇంతక్రితం ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక సేవల విభాగంలో కార్యదర్శిగా పనిచేశారు. రాష్ట్రంతో పాటు కేంద్ర ప్రభుత్వ స్థాయిలలో ఆర్థిక, పన్నుల విషయంలో ఆయనకు విస్తృత అనుభవం ఉంది. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల విధాన రూపకల్పనలో అయన కీలక పాత్ర పోషిస్తున్నారు.

**సమన్వయానికి మారుపేరు...**

ఉర్జిత్ పటేల్ ఆకస్మిక నిష్క్రమణ తర్వాత 2018 డిసెంబర్ 12న దాస్ ఆర్‌బీఐ 25వ గవర్నర్‌గా నియమితులయ్యారు. మూడేళ్ల పదవీకాలం పూర్తయిన తర్వాత ఆయన పదవీ కాలాన్ని మరో మూడేళ్లు కేంద్రం పొడిగించింది. ఈ పొడిగించిన పదవీకాలం మంగళవారంతో ముగియనుంది. సెంట్రల్ బ్యాంక్ వద్ద మిగులు నిధుల బదిలీ సమస్యపై ఆర్‌బీఐ%-% ప్రభుత్వానికి మధ్య సంఘర్షణ నేపథ్యంలోనే పటేల్ ఆకస్మిక రాజీనామా చోటుచేసుకుందన్న వార్తలు అప్పట్లో వెలువడ్డాయి. ఉర్జిత్ రాజీనామా నేపథ్యంలో అనిశ్చితిని ఎదుర్కొన్న మార్కెట్‌కు తిరిగి విశ్వాసాన్ని అందించిన వ్యక్తిగా శక్తికాంతదాస్ నిలిచారు.

# అదనపు రుణానికి రూట్.. టాపప్ హోమ్‌లోన్!

### వేగంగా, డిజిటల్‌గా మంజూరు
### ఎలాంటి పత్రాలు అవసరం లేదు
### వడ్డీ రేటు ఇతర రుణాల కంటే తక్కువ
### అన్నీ ఆలోచించాకే నిర్ణయం
### ముఖ్య అవసరాలకే పరిమితం కావాలి

సొంతిల్లు.. చాలా మంది జీవిత లక్ష్యాల్లో ఒకటి. రుణంపై సొంతిల్లు సమకూర్చుకునే వారే ఎక్కువగా ఉంటున్నారు. అలా గృహ రుణం తీసుకున్న తర్వాతి కాలంలో ఎదురయ్యే అవసరాల కోసం అదనపు రుణం తీసుకునే అవకాశం ఉంటే..? గృహ నవీకరణ లేదా విద్యా సంబంధిత ఫీజుల చెల్లింపు లేదా అనారోగ్యం.. అవసరం ఏదైనా గృహ రుణంపై టాపప్ రుణం సులభంగా లభిస్తుంది.

కాకపోతే ఈ విధంగా తీసుకుంటున్న రుణం ఏ అవసరాలకు వినియోగిస్తున్నారనేది ఇంత వరకు బ్యాంక్‌లు పెద్దగా పట్టించుకునేవి కావు. కానీ, ఇటీవలే ఆర్‌బీఐ ఈ విషయమై బ్యాంక్‌లను హెచ్చరించింది. కనుక టాపప్ హోమ్‌లోన్‌ను ఏ అవసరం కోసం తీసుకుంటున్నామనేది రుణ గ్రహీతలు సైతం ఒక్కసారి పరిశీలన చేసుకోవాల్సిందే. చౌకగా లభించే ఈ రుణాన్ని ముఖ్యమైన అవసరాల్లో వినియోగించుకోవడం ద్వారా తగినంత ప్రయోజనం పొందొచ్చు.

**టాపప్ అంటే...**

అప్పటికే తీసుకున్న గృహ రుణంపై అదనపు రుణాన్ని తీసుకోవడమే టాపప్ హోమ్‌లోన్ అవుతుంది. దాదాపు అన్ని బ్యాంక్‌లు, ఎన్‌బీఎఫ్‌సీలు ఈ తరహా రుణాలను ఆఫర్ చేస్తుంటాయి. ఇంటి విలువ ఎంత? ఇంటికి తీసుకున్న రుణానికి చెల్లింపులు ఏ విధంగా చేస్తున్నారు? అప్పటి వరకు ఎంత మేర చెల్లించారు? తదితర అంశాల ఆధారంగా ఈ రుణానికి అర్హత లభిస్తుంది. ఇది సెక్యూర్డ్ లోన్ కిందకే వస్తుంది. కనుక బ్యాంక్‌లకు వీటిపై రిస్క్ తక్కువే. అయితే రుణ గ్రహీత చెల్లింపుల సామర్థ్యాన్ని బేరీజు వేసుకున్న తర్వాతే ఈ రుణంపై బ్యాంకింగ్ నిర్ణయం తీసుకుంటుంది.

**ఎలా పనిచేస్తాయి?**

“గృహ రుణం తీసుకున్న తర్వాత క్రమం తప్పకుండా ఈఎంఐ చెల్లిస్తూ.. 18%-%24 నెలలు గడిచిన తర్వాత టాపప్ లోన్ తీసుకునేందుకు అర్హత లభిస్తుంది” అని విష్ఫిన్ సీఈవో రిషి మెహ్రా తెలిపారు. వాస్తవంగా జారీ అయిన గృహ రుణం నుంచి అప్పటికి మిగిలి ఉన్న రుణ బకాయి పోను మిగిలిన మొత్తం టాపప్‌గా లభిస్తుంది. అంటే అప్పటి వరకు తీర్చిన రుణం మొత్తమే తిరిగి రుణంగా తీసుకోవచ్చు. ఉదాహరణకు రూ.కోటి విలువ చేసే ఇంటి కోసం గరిష్ఠ పరిమితి మేరకు రూ.80 లక్షల రుణం తీసుకున్నారని అనుకుందాం. తర్వాత ఐదేళ్లలో రూ.10లక్షలు అసలు తీర్చివేసినట్టయితే.. అప్పుడు తిరిగి రూ.10 లక్షల మేర టాపప్ హోమ్‌లోన్‌కు అర్హత ఉంటుంది. అంతేకాదు ఈ ఐదేళ్లలో పెరిగిన ఇంటి విలువను సైతం బ్యాంక్‌లు పరిగణనలోకి తీసుకుంటాయి. రూ.కోటి విలువ చేసే ఇంటి విలువ ఐదేళ్లలో రూ.1.20 లక్షలకు చేరిందనుకుంటే అప్పుడు రుణ అర్హత రూ.96లక్షలకు పెరుగుతుంది. ఈ రుణ కాల వ్యవధి కూడా, గృహ రుణం కాలానికి మించకుండా ఉంటుంది. చాలా బ్యాంక్‌లు, ఎన్‌బీఎఫ్‌సీలు టాపప్ హోమ్‌లోన్‌ను 15 ఏళ్ల కాలవ్యవధి వరకు ఆఫర్ చేస్తున్నట్టు పైసాబజార్ హోమ్ లోన్స్ హెడ్ రతన్ చౌదరి తెలిపారు. గృహ రుణం కాల వ్యవధి ఇంకా ఏడేళ్లు, అంతకు మించి ఉంటే.. ఇతర రుణాల కంటే తక్కువ ఈఎంఐకే రుణం పొందొచ్చని చౌదరి సూచించారు.

సులభతరం

టాపప్ హోమ్‌లోన్‌ను చాలా సంస్థలు డిజిటల్‌గా మంజూరు చేస్తున్నాయి. కనుక వేగంగా రుణం చేతికి అందుతుంది. అప్పటికే గృహ రుణం కోసం అన్ని పత్రాలు సమర్పించి ఉంటారు కనుక.. అదనంగా ఎలాంటి డాక్యుమెంట్ల అవసరం ఏర్పడదు. అన్ని పత్రాలు దగ్గర ఉండడంతో బ్యాంక్‌లు వేగంగా నిర్ణయం తీసుకుంటాయి. రుణ గ్రహీత తాజా క్రెడిట్ రిపోర్ట్‌ను తప్పకుండా పరిశీలిస్తాయి.

**చౌక ఆప్షన్**

అన్ని రుణాల్లోకి గృహ రుణం చౌక వడ్డీ రేటుకే లభిస్తుంది. గృహ రుణంపై ప్రస్తుతం అమల్లో ఉన్న వడ్డీ రేటే.. టాపప్‌కి సైతం అమలవుతుంది. పర్సనల్ లోన్, క్రెడిట్‌కార్డుపై రుణం, బంగారంపై రుణం కంటే టాపప్ హోమ్‌లోన్ చౌక అని పైసాబజార్ రతన్ చౌదరి తెలిపారు. ఒకవేళ అప్పటికే క్రెడిట్ కార్డ్‌పై రుణం లేదా వ్యక్తిగత రుణం తీసుకుని, అధిక వడ్డీ రేటు చెల్లిస్తుంటే.. అటువంటి వారు సైతం టాపప్ హోమ్‌లోన్ తీసుకుని వాటిని తీర్చివేయడం ద్వారా భారాన్ని తగ్గించుకోవచ్చు. పర్సనల్, క్రెడిట్ కార్డు రుణాలు అన్ సెక్యూర్డ్ కిందకు వస్తాయి. అందుకే వాటిపై వడ్డీ రేటు ఎక్కువ. గృహ రుణం సెక్యూర్డ్ (ఇల్లు తనఖాపై) కనుక వడ్డీ రేటు తక్కువ. సులభంగా, చౌకగా వస్తుందని చెప్పి టాపప్ హోమ్‌లోన్‌కు మొగ్గు చూపించే ముందు, అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలన చేయడం ఎంతో అవసరం. టాపప్ రుణాలతో వచ్చే పెద్ద సమస్య నెలవారీ చెల్లించాల్సిన ఈఎంఐ పెరిగిపోవడమేనని సెబీ నమోదిత ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్ (ఆర్ఐఏ), సహజ్ మనీ వ్యవస్థాపకులు అభిషేక్ కుమార్ తెలిపారు. టాపప్ హోమ్ రుణాలు అనుత్పాదక అవసరాలకు వినియోగం అవుతుండడంపై ఆర్‌బీఐ ఇటీవలే బ్యాంక్‌లు, ఎన్‌బీఎఫ్‌సీలను అప్రమత్తం చేసింది. ఈ రుణాలు తీసుకున్న వారు దేనికి వినియోగిస్తున్నారో తెలుసుకోవాలని కోరింది. ముఖ్యంగా ఈ తరహా రుణాలు ఇటీవలి కాలంలో గణనీయంగా పెరిగిపోయాయి. లోన్%-%టు%-%వేల్యూ రేషియో (ప్రాపర్టీ విలువపై జారీ చేసే రుణం మొత్తం/ఎల్‌టీవీ), రిస్క్‌లు, రుణ నిధుల వినియోగంపై ఆర్‌బీఐ ఆందోళన వ్యక్తం చేసింది. కనుక ఈ తరహా రుణాలు స్పెక్యులేటివ్ అవసరాలకు తీసుకోవడం లేదని బ్యాంక్/ఎన్‌బీఎఫ్‌సీని నమ్మించాల్సి రావచ్చు. ఇలా తీసుకున్న నిధులను ట్రేడింగ్‌లో నష్టపోయి, తిరిగి చెల్లింపులు చేయలేకపోతే అప్పుడు రుణం ఇచ్చిన బ్యాంక్ ఇంటిని జప్తు చేస్తుందన్నది మర్చిపోవద్దు. “టాపప్ హోమ్ లోన్స్ అన్నవి సాధారణంగా గృహ నవీకరణ కోసమే. పిల్లల విద్య లేదా వైద్య వ్యయాలు వంటి ఇతర అవసరాలకు కూడా వీటిని వినియోగించుకోవచ్చు. రుణం తీసుకునే సమయంలోనే దీనిపై బ్యాంక్‌లు నిబంధనల గురించి స్పష్టంగా తెలియజేస్తాయి” అని బ్యాంక్ బజార్ సీఈవో ఆదిల్ శెట్టి వివరించారు. అయితే ఈ రుణాన్ని స్పెక్యులేటివ్ అవసరాలకు వినియోగించరాదని సూచించారు. ఇదే విషయం రుణ ఒప్పంద నిబంధనల్లోనూ స్పష్టంగా ఉంటుంది.

**రుణం రాకపోతే..?**

చాలా సంస్థలు బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ సమయంలో (గృహ రుణం బదిలీ) టాపప్ రుణాలు ఆఫర్ చేస్తున్నట్టు పైసాబజార్ చౌదరి తెలిపారు. ఇంటి రుణం ఇచ్చిన సంస్థ దగ్గర టాపప్ హోమ్ లోన్ పొందలేకపోతే.. లేదా అధిక వడ్డీ రేటు వసూలు చేస్తున్నట్టు అయితే.. అప్పుడు మిగిలి ఉన్న గృహ రుణాన్ని (బ్యాలెన్స్) మరో సంస్థకు బదిలీ చేసుకోవడం ద్వారా టాపప్ హోమ్‌లోన్‌ను పొందొచ్చని చౌదరి సూచించారు.

# ప్రీమియంపై జీఎస్టీ మినహాయింపు..?



ఆరోగ్యబీమా ప్రీమియంపై జీఎస్టీ మినహాయింపు అంశానికి సంబంధించి త్వరలో కీలక ప్రకటన వెలువడనుంది. ఈ నెల 9వ తేదీన జరగబోయే జీఎస్టీ కౌన్సిల్‌లో ఈమేరకు నిర్ణయం తీసుకోనున్నట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఒకవేళ అనుకున్న విధంగానే ఆరోగ్య బీమా ప్రీమియంపై జీఎస్టీ మినహాయిస్తే రూ.650 కోట్ల నుంచి రూ.3,500 కోట్లు వరకు కేంద్ర ఖజానాపై భారం పడనుంది.దేశంలో చాలామంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల ఖర్చు ఏటా పెరుగుతోంది. కొన్ని సర్వేల ప్రకారం వైద్య ఖర్చులు ఏటా 30-40 శాతం మేర అధికమవుతున్నాయి. దాంతో చాలామంది ఆరోగ్య బీమా తీసుకుంటున్నారు. అయితే ప్రతివ్యక్తి ఎప్పుడో ఒకప్పుడు ఈ సదుపాయాన్ని ఉపయోగిస్తున్నాడు. కాబట్టి పాలసీదారులకు అండగా నిలిచేలా ప్రభుత్వం తాము చెల్లిస్తున్న బీమా ప్రీమియంపై జీఎస్టీని మినహాయించాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. గతంలో జరిగిన పార్లమెంట్ సమావేశంలోనూ ప్రతిపక్ష నేతలు, నితిన్ గడ్కరీ వంటి పాలకపక్ష నేతలు ఆరోగ్య బీమా ప్రీమియంపై జీఎస్టీను తొలగించాలని ఆర్థికశాఖకు సిఫార్సు చేశారు. దాంతో త్వరలో జరగబోయే సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకుంటారనే ఊహాగానాలు వస్తున్నాయి. ప్రీమియంపై జీఎస్టీ మినహాయిస్తే బీమా కంపెనీలు మరింత ఎక్కువగా పాలసీలు జారీ చేసే అవకాశం ఉంది. దాంతో ఆయా కంపెనీల రెవెన్యూ పెరుగుతుందని మార్కెట్ భావిస్తోంది. ?ప్రస్తుతం ఆరోగ్య బీమా ప్రీమియంపై 18 శాతం జీఎస్టీ వసూలు చేస్తున్నారు. ఇదిలాఉండగా, జీఎస్టీని పూర్తిగా మినహాయించకుండా కొన్ని షరతులతో పన్ను తగ్గించే అవకాశం ఉందని కొందరు అభిప్రాయపడుతున్నారు.

# పెరిగిన హెచ్‌డీఎఫ్‌సీ వడ్డీ రేట్లు

భారతదేశంలో దిగ్గజ ప్రైవేట్ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేట్లను పెంచినట్లు అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించింది.అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. హెచ్‌డీఎఫ్‌సీ వడ్డీ రేట్లను 5 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. దీంతో మూడు నెలల ఎంసీఎల్‌ఆర్ 9.30 శాతంగా ఉంది. ఒక సంవత్సరానికి ఎంసీఎల్‌ఆర్ 9.45 శాతంగా ఉంది. ఎంసీఎల్‌ఆర్ పెరిగితే లోన్ ఈఎంఐ పెరుగుతుంది. ఇందులో ఆటో లోన్స్, పర్సనల్ లోన్స్ రెండూ ఉంటాయి. ఇది కస్టమర్ల మీద ప్రభావం చూపిస్తుంది.

**ఓవర్ నైట్: 9.10 శాతం**

**ఒక నెల: 9.15 శాతం**

**మూడు నెలలు: 9.30 శాతం**

**ఆరు నెలలు: 9.40 శాతం**

**ఒక సంవత్సరం: 9.45 శాతం**

**రెండు సంవత్సరాలు: 9.45 శాతం**




**మూడు సంవత్సరాలు: 9.45 శాతం**

**ఎంసీఎల్ఆర్ అంటే..**

ఎంసీఎల్‌ఆర్ అంటే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్. బ్యాంకులు ఈ ఎంసీఎల్‌ఆర్ రేటును ప్రామాణికంగా తీసుకుని రుణాలపై వడ్డీ రేట్లను నిర్ణయిస్తాయి. దీన్నే రుణాలపై విధించే కనీస వడ్డీ రేటుగా వ్యవహరిస్తారు. అందువల్ల ఎంసీఎల్‌ఆర్ రేటు పెరిగితే.. రుణాలపై వడ్డీ రేట్లు కూడా పెరుగుతాయి.

# కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకం

**ఎస్సీ వర్గీకరణను విస్మరిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పతనం ఖాయం.**

**మెక్కా సాయి మాదిగ**

**ఎంఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు**



**బాన్సువాడ క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గ కేంద్రంలో మాదిగ స్టూడెంట్ ఫెడరషన్ సాయి మాదిగ మాట్లాడుతూ....1965 లోనే ఎస్సీ రిజర్వేషన్లు ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు అందడం లేదని,ఎస్సీ వర్గీకరణ చేయాలని లోకూర్ కమిటీ కాంగ్రెస్ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తే దాని చెత్తబుట్టలో పడేసి సామాజిక న్యాయాన్ని అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని.మాదిగలు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తే పది ఏళ్ళు దేశంలో అధికారంలో ఉండి కూడా పట్టించుకోలేదని అన్నారు.ఇప్పటికి సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలే చేసుకోవచ్చని తీర్పు ఇస్తే ఆ తీర్పును కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ అమలు చేయలేదని అన్నారు.కాంగ్రెస్ డీఎన్ఏ లోనే సామాజిక న్యాయ వ్యతిరేకత ఉందని.ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలో ముందుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటిస్తే కాంగ్రెస్ అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసి ఎస్సీ వర్గీకరణ మీద ముందుకు వెళ్లకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నియంత్రించిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి మాలలను నెత్తి మీదకు ఎత్తుకొని మాదిగ జాతిని తన పాదాల కింద అణచివేసిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఏ మాత్రం నిజాయితీ ఉన్నా సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకువచ్చి సామాజిక న్యాయం పట్ల తన చిత్తశుద్ధిని చాటుకోవాలని,ఎస్సీ వర్గీకరణను అమలు చేయనంత వరకు కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం గురించే చెప్పే ఊకదంపుడు ఉపన్యాసాలను ప్రజలు నమ్మరు అని అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణను అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అందుకోసం ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి మండల,గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.



# కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ...!

**ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డిపద్మ దంపతులు...!**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** స్వామియే శరణమయ్యప్ప.. హరి హరి వాసనే..శరణమయ్యప్ప అంటూ వేలాదిమంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో నవాబుపేట మండల కేంద్రంలోని లింగంపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్ లో మార్మోగింది.కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకటరెడ్డి,పద్మ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మహా పడిపూజ కార్యక్రమం గణపతి హోమంతో ప్రారంభమైంది.ఫంక్షన్ హాల్ ఆవరణంలో ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి.. సర్వంగా సుందరంగా రంగురంగుల పువ్వులతో అలంకరించారు.ముందుగా శ్రీ విఘ్నేశ్వర,శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం, నిర్వహించారు.అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ సందర్భంగా..18 కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి,సామ వెంకట్ రెడ్డి 18 కలశాలతో అభిషేకించారు.కపిల్ మద్దూరి స్వామి భజన పాటలతో అక్కడి ప్రాంగణం స్వామివారి నామస్మరణతో మారుమ్రోగింది. అయ్యప్ప స్వాముల పేటతుళ్ళి భక్తులను ఆకట్టుకుంది.అనంతరం పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు. సుమారు 1000 మంది భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాన్ని మలుపు తిప్పిన దీక్ష విజయ్ దివాస్

**రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి**



**గండిపేట( క్రైమ్ మిర్రర్) :**తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పిందని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి అన్నారు.దీక్షా -దివాస్ కార్యక్రమంలో భాగంగా సోమవారం రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ భగవతిగూడలోని సెంట్ ఆల్ఫాన్సా అనాథ ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పోరెడ్డి ధర్మారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఏప్రిల్ 27-2001న గులాబీ జెండాను ఎగరవేసి మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పిన మహనీయుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అని అన్నారు.స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన 9/12/2009 రోజును రాష్ట్ర చరిత్రలో దీక్ష విజయ్ దివాసుగా నిలిచిపోయిన శుభదినమన్నారు.కాంగ్రెస్‌కు తెలంగాణలో ఎందుకు అధికారం ఇచ్చామని ప్రజలు బాధపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలు పరిష్కరించే ఆలోచన లేదని,నిర్బంధం, నియంతృత్వంపైనే ఎక్కువ శ్రద్ధ ఉన్నదని విమర్శించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పదేళ్ళ పాలనలో రామరాజ్య పరిపాలన కొనసాగింది ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు ప్రీతం రాజ్, కావేలి గూడెం గిరిబాబు,దేవదాస్, నరేష్ ముదిరాజ్,నరేందర్ రెడ్డి,టి ర్ స్ వి అధ్యక్షుడు కట్టెలమండి గౌతమ్, సుల్తానా, యశోదమ్మ, శీను కాకా, వెంకటేష్,శివ, కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు

# పెద్ద కొడప్గల్ లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు






**పెద్ద కొడప్గల్ క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు.పటాకులు పేల్చి సోనియమ్మ జిందాబాద్,కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ నినదించారు.అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల,ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెన్నులు,అరటి పండ్లను అందజేశారు.సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా పెద్దకొడప్గల్ పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు ఆక్కలి సాయిరెడ్డి మాట్లాడుతూ....10వ తరగతిలో 10/10 మార్కులు వచ్చిన విద్యార్థులకు 11వేల రూపాయలు ప్రోత్సాహక బహుమతి ఇస్తానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద కొడప్గల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి,చిప్ప మోహన్,నాగిరెడ్డి,అక్కలి సాయి రెడ్డి,మల్లప్పపటేల్,శ్యామప్ప,బస్వరాజ్ దేశాయ్,డాక్టర్ సంజీవ్,మారుతి,శ్రీను,రషీద్ ఫిరోజ్,గణపతి,అహ్మద్,హనుమాన్లు,పండరి,మాష్టాజి,బచ్చన్,తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్పేట్ లో పార్క్ స్థలాలు లేవనడం సిగ్గు చేటు


**పార్కు స్థలాలు మాయమవుతున్నాయని ఒప్పుకున్న షాడో మేయర్ ం రామకృష్ణారెడ్డి**

**మేయర్,అప్పటి అధికారులు వైఫల్యం వల్లనే పార్క్ స్థలాలు మాయం అయ్యాయి రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి**

**ఎన్ని పార్కు స్థలాలు ఉన్నాయో ఆదారాలతో నిరూపిస్తా ంరామకృష్ణ రెడ్డి**

**ప్రేక్షక పాత్ర వహిస్తున్న బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ం రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి**

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్)** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ లో ఆదివారం రాత్రి మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పార్కు స్థలాలు లేకపోవడం వల్ల యువత ఇబ్బంది పడుతున్నారని ఇలాంటి బాక్స్ క్రికెట్ల గ్రౌండ్ల వల్ల యువతకు ఉపయోగపడుతుందని వాక్యానించారు.ఈ సందర్భంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి నర్సింహారెడ్డి మాటలను ఖండిస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పార్క్ స్థలాలు ఎన్నో ఉన్నాయి కానీ అవన్నీటిని మాయం చేస్తున్నది బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులే అని ఏద్దేవా చేసారు.ఇంత జరుగుతున్న కార్పొరేషన్ మేయర్ మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు సైతం కార్పొరేషన్ను అవినీతితో భ్రష్టు పట్టించారని, దాంట్లో షాడో మేయర్ పాత్ర కూడా ఉందని ఆరోపించారు. త్వరలోనే కార్పొరేషన్ లో కబ్జాకు గురైనటువంటి పార్కు స్థలాలను పూర్తి ఆధారాలతో హైడ్రాకు ఫిర్యాదు చేస్తానని, అదేవిధంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని రామకృష్ణ రెడ్డి తెలిపారు.



# తెలంగాణ రాష్ట్రస్థాయి కుంపు టోర్నమెంట్లో ఆరు గోల్డ్ మెడలు సాధించిన జగిత్యాల వీర కుంపు అకాడమీ విద్యార్థులు..!




**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** ఇది కుంపు మాస్టర్ వెంకటేశ్వర్ కఠోర శిక్షణతో సాధించడం జరిగినది.విద్యార్థుల స్పారింగ్లో మూడు గోల్డ్ కటాల్లో మూడు గోల్డ్ సాధించిన విద్యార్థులు మనుస్ కుమార్ గోల్డ్ స్పారింగ్ మరియు గోల్డ్ ఇన్ కట. అలాగే బుర్ర కనిష్క గోల్డ్ ఇన్ స్పారింగ్. గోల్డ్ ఇన్ కట.మన్విత గోల్డ్ ఇన్ స్పారింగ్.గోల్డ్ కట లో సాధించారు. కుంపు మాస్టర్ వెంకటేశ్వర్లు కఠోర శ్రమ కు నిదర్శనం.

# తుక్కుగుడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్న కె ఎల్ ఆర్,పార్టీ కార్యకర్తలు**



**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని పార్టీ కార్యాలయంలో కె ఎల్ ఆర్ నివాసంలో సోనియాగాంధీ జన్మదిన ఘనంగా నిర్వహించారు.తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఉదయం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున చేరుకొని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచేన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన అగ్రనేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనం గా నిర్వహించారు.కె ఎల్ ఆర్ కేక్ కట్ చేసి స్వీట్ లు తినిపించుకున్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలం మార్కెట్ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, సోనియా గాంధీ ఆ యు రారోగ్యాలతో ఉండాలని, ప్రజా సేవలో ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.

## పార్లమెంటులో కొనసాగిన వాయిదాల పర్వం


### మణిపూర్ హింసపై చర్చకు రాహుల్ పట్టు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** పార్లమెంట్ ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి దాదాపుగా ఇదే పరిస్థితి. అయితే సోమవారం ఉదయం 11.00 గంటలకు పార్లమెంట్ ఎప్పటిలాగా ప్రారంభమైంది. కానీ మణిపూర్‌లో అశాంతి, శంభులో హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో వాటిపై చర్చ జరగాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అధ్యక్షతన విపక్షాలు పట్టుబట్టాయి. ఈ నేపథ్యంలో సభ ప్రారంభమైన కొన్ని నిమిషాల్లోనే వాయిదా పడింది. మధ్యాహ్నం 12.00 గంటల వరకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక ఈ శీతాకాల సమావేశాలు మరికొద్ది రోజుల్లో.. ముగియనున్నాయి. దీంతో ఈ సమావేశాల్లో ముఖ్యంగా మూడు కీలక బిల్లులు... రైల్వే (అమాండమెంట్) బిల్లు 2024, డిజాస్టర్ మేనేజ్‌మెంట్(అమాండమెంట్) బిల్లు 2024, బ్యాంకింగ్ లాస్ (అమాండమెంట్) బిల్లు 2024 బిల్లులను ఈ రోజు ఆమోదం పొందే అవకాశాలున్నట్లు తెలుస్తుంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు.. నవంబర్ 25వ తేదీన ప్రారంభమైనాయి. నాటి నుంచి నేటి వరకు మణిపూర్ లో అశాంతి, శంభులో హింసతోపాటు పలు సమస్యలపై సభలో చర్చించాలని ప్రతిపక్ష పార్టీలు పట్టుబడుతోన్నాయి. అందుకు సభలో సమయం కేటాయించకపోవడంతో.. ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. నిరసనకు దిగాయి. ఈ నేపథ్యంలో సభ సజావుగా సాగడం లేదు. మరోవైపు విపక్షాల తీరును బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి తీవ్రంగా తప్పు పడుతోంది. ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు, ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగించేందుకు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భాగమయ్యారని బీజేపీ మండిపడ్డింది.

# బియ్యం దోపిడీ ముఠా ఆటకట్టించేందుకు సిట్

### అందరి కళ్లుగప్పి విదేశాలకు బియ్యం తరలింపు

### ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం నియమించిన " సిట్" పేదల బియ్యం దోపిడీ ముఠా ఆట కట్టిస్తుందని ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ తెలిపారు. కాకినాడ పోర్టులో కూలీలకు పని కల్పించడం అంటే అక్రమ అవినీతి బియ్యం వ్యాపారంతో కాదు, సక్రమమైన ఎగుమతులు - దిగుమతుల వ్యాపారంతో అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం పేదలకు ఆకలి తీర్చాలని రెట్టింపు బియ్యం ఇస్తే, కాకినాడ పోర్టు నుంచి రెట్టింపు బియ్యం విదేశాలకు వెళ్లిందని లెక్కలు చెబుతున్నాయన్నారు. పేదల బియ్యం దోపిడీ పైన "సిట్" అనగానే కలుగులో ఉన్న అవినీతిపరులు స్టాండ్, అటెన్షన్ అండ్ రన్ అనే పరిస్థితికి వచ్చారని చెప్పారు..ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బియ్యం ఎగుమతి చేస్తున్న నౌకను ఆపడం వెనక ఉన్న స్ఫూర్తి ముఖ్యమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం పేదలకు ఉచిత బియ్యం కోసం సంవత్సరానికి సగటున రూ.16 వేల కోట్లు వెచ్చిస్తున్న నిధులు దుర్వినియోగం కావడం బాధాకరమని తెలిపారు. ప్రస్తుతం దాదాపు రూ.10 వేల కోట్లు కేంద్రానికి, రూ.6 వేల కోట్లు రాష్ట్రానికి ఉచిత బియ్యం కోసం వ్యయం అవుతుందని అన్నారు. "గడచిన ఐదేళ్లలో మొత్తం రూ.80 వేల కోట్లు ఖర్చు అయితే కేంద్ర ప్రభుత్వం రూ.50 వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.30 వేల కోట్లు ఖర్చు అయ్యింది. 2019 - 24 మధ్య పేదలకు అందాల్సిన రూ.80 వేల కోట్ల ఉచిత బియ్యంలో సింహ భాగం అవినీతిపరులకు ఆదాయ మార్గంగా మారింది. పేదల ఆకలి తీర్చాల్సిన బియ్యం దోపిడీతో వారి కడుపు కొట్టి జేబులు నింపుకోవాలని చూస్తున్నారు. అర్హులైన పేదల ఆకలి తీరేవిధంగా బియ్యం పంపిణీలో సంస్కరణలు సూచించాల్సిన అవసరం ఉంది. పేదలకు పట్టెడు అన్నం పెట్టడానికి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావురూ. 2/- కిలో బియ్యం పథకం ప్రారంభించారు. పేద ప్రజలకు ఉచిత బియ్యం పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గరీబ్ కల్యాణ్ అన్న యోజన ప్రారంభించారు. దీనికి అదనంగా జాతీయ ఆహార భద్రత చట్టం క్రింద ఇచ్చే బియ్యం అదనం. గత మూడు సంవత్సరాలుగా స్థిరమైన వాస్తవిక సమాచారంతోనే ప్రజలతో కలిసి ముందుకెళు_న్నాం. 10 అక్టోబర్ 2024న సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులను ప్రభుత్వ ఉచిత బియ్యం సమీక్ష కోసం సమాచారాన్ని అడగాం. బియ్యం దోపిడీ పైన సమాచార హక్కు చట్టం ద్వారా జూలై 2022లో మొదలైంది. 11 నవంబర్ 2022న లభించిన పూర్తి సమాచారంతో మొదటిసారి స్థానిక, జాతీయ మీడియా ద్వారా బియ్యం దోపిడీ పైన మేము వివరాలు ఇవ్వడం జరిగింది. పలు సందర్భాల్లో బియ్యం అవినీతి పైన ప్రశ్నిస్తూనే టీడీపీ జాతీయ కార్యాలయంలో 22 ఏప్రిల్ 2024న కూటమి నాయకుల బియ్యం దోపిడీ లెక్కలతో సహా వివరించాం.15 అక్టోబర్ 2024 న సివిల్ సప్లై అధికారులతో చర్చించినప్పుడు చాలా సంస్కరణలు ప్రస్తావనకు వచ్చాయి" అని లంకా దినకర్ తెలిపారు.

## రెండో జాబితాను విడుదల చేసిన ఆప్‌పార్టీ

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే 11 మందితో తొలి జాబితాను రిలీజ్ చేసిన అధికార ఆప్.. తాజాగా 20 మంది అభ్యర్థులతో రెండో జాబితాను కూడా విడుదల చేసింది. ఇక ఈ లిస్ట్‌లో మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా పేరు ఉంది. ఆయన ఈసారి పట్పర్‌గంజ్ అసెంబ్లీ స్థానం నుంచి కాకుండా.. జంగ్‌పురా నుంచి బరిలోకి దిగనున్నారు. ఇక ఇటీవలే ఆప్‌లో చేరిన ఉపాధ్యాయుడు అవధ్ ఓజాకు పట్పర్‌గంజ్ స్థానాన్ని కేటాయించారు. ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70 స్థానాలు ఉన్నాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ 70 స్థానాల్లో 62 స్థానాలను గెలుచుకున్న విషయం తెలిసిందే.

## మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా బీజేపీ ఎమ్మెల్యే రాహుల్ నర్వేకర్

**ముంబై, (క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా బీజేపీ ఎమ్మెల్యే రాహుల్ నర్వేకర్ ఎన్నికయ్యారు. వరుసగా రెండోసారి ఆయన ఆ పదవికి ఎన్నికయ్యారు. స్పీకర్ పదవి కోసం ఆయన ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీలు అజిత్ పవార్, ఏకనాథ్ షిండే, ఇతర బీజేపీ నేతలు ఆయనకు సపోర్టు ఇచ్చారు. స్పీకర్ పోస్టు కోసం మహా వికాశ్ అగాఢీ కూటమి నామినేషన్ దరఖాస్తు చేయలేదు. ప్రతిపక్ష నేత ఎన్నిక అంశంలో స్పీకర్ నర్వేకర్ పాత్రపై అందరి దృష్టి ఉన్నది. అసెంబ్లీలో ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీకి 10 శాతం కన్నా తక్కువ సీట్లు ఉన్నాయి.

## ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకోం

### వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 11సీట్లు కూడా రావు : హెూంమంత్రి వంగలపూడి అనిత



**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఇప్పుడొచ్చిన 11 సీట్లు కూడా రావని హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం విజయవాడలోని సబ్‌జైల్‌ను పరిశీలించారు. అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకోవడానికి రావడం జరిగిందని, మౌలిక వసతులపై ఆరా తీశామని, జైలులో అధికారులపై వస్తున్న ఆరోపణలపై తనిఖీ చేయడం జరిగిందని ఆమె అన్నారు. జైలుఅధికారులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుగుతోందని, రెండు రోజుల్లో నివేదిక వస్తుందని త్వరలో చర్యలు తీసుకుంటానమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విజయవాడలో హెూంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తప్పులు బయటపడుతున్నాయని వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయి రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయసాయి తన స్థాయి.. వయసును మరిచిపోయి నోటికొచ్చినట్లు చిల్లరగా మాట్లాడుతున్నారని.. ఇది మంచి పద్ధతి కాదని.. ఆయన విజ్ఞతకే వదిలివేస్తున్నామని అన్నారు. విజయసాయి ఎన్ని రకాలుగా సీఎం చంద్రబాబును తిట్టినా.. బురద జల్లినా.. పవన్ కల్యాణ్‌కు.. తమకు మధ్య చిచ్చుపెట్టాలని ప్రయత్నించినా.. ఏం చేసినా.. 'నిన్ను మాత్రం వదిలిపెట్టేదిలేదని' హెూంమంత్రి హెచ్చరించారు. విజయసాయి రెడ్డి ఎంతమంది వద్దకు వెళ్లి ఎన్ని రకాలుగా మాట్లాడినా, తన గురించి విమర్శలు చేసినా ఏం భయపడేదిలేదని హెూంమంత్రి అనిత స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ నేతలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని, ప్రజల సొమ్ము తిన్నారని, ఆస్తులు కొల్లగొట్టారని.. ఈ అంశాలపై విచారణ జరుగుతోందని అన్నారు. ఏ తప్పు చేయకపోతే విజయసాయి రెడ్డికి భయమెందుకు.. ధైర్యంగా ముందుకొచ్చి విచారణ చేసుకోమని చెప్పాలన్నారు. అవన్నీ వదిలేసి చంద్రబాబు, పవన్ కల్యాణ్ మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని అనిత మండిపడ్డారు. తాము చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని.. అవన్నీ వదిలేసి టాపిక్‌ను డైవర్టు చేసే విధంగా మీడియా ముందు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇదే విధంగా వైఎస్సార్‌సీపీ నేతలు వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో ఈ 11 సీట్లు కూడా రావని హెూంమంత్రి అనిత జోష్యం చెప్పారు. రేషన్ బియ్యం అక్రమాలపై విచారణ జరుగుతోందని.. నిందుతులను వదిలిపెట్టేదిలేదని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బోరుగడ్డ అనిల్‌కు పోలీస్ స్టేషన్‌లో రాచమర్యాదలపై ఓ మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. ఆ విషయం తమ దృష్టికి వచ్చిందని, విచారణ జరిపి అధికారులపై చర్యలు తీసుకున్నామని హెూంమంత్రి తెలిపారు.

## నందికొట్కూరులో దారుణ ఘటన

### ప్రేమించలేదని బాలికపై ఆక్రోశం

### పెట్రోల్ పోసి తగులబెట్టిన యువకుడు

**నంద్యాల,(క్రైమ్ మిర్రర్):** నంద్యాల జిల్లా నందికొట్కూరులో దారుణం చోటుచేసుకుంది. మరో ప్రేమోన్మాది చర్యకుఎ యువతి బలయ్యింది. ప్రేమించలేదనే కారణంతో బాలికపై యువకుడు పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ బాలిక మృతిచెందింది. యువకుడికి మంటలు అంటుకోవడంతో గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దుర్తి మండలం సామర్లకోటకు చెందిన బాలికను కలుగొట్లకు చెందిన యువకుడు రాఘవేంద్ర (21) కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. దీంతో బాలిక తల్లిదండ్రులు ఆమెను నందికొట్కూరులోని అమ్మమ్మ ఇంటికి పంపారు. ఆరు నెలల క్రితం యువకుడు అక్కడికి వచ్చాడు. దీంతో ఈ విషయాన్ని ఆమె తల్లిదండ్రులకు చేరవేశారు. బాలిక స్నేహితులు ఎవరు వచ్చినా ఇంటికి రానివ్వొద్దని వారు సూచించారు. అయితే ఆదివారం అర్ధరాత్రి దాటాక ఆ రాఘవేంద్ర మళ్లీ వచ్చాడు. చదువుకునే గదిలో బాలిక నిద్రిస్తుండగా డోర్ కొట్టాడు. డోర్ తెరవడంతో లోపలికి వెళ్లి గడియపెట్టాడు. ఆ తర్వాత కాసేపటికి బాలికపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దీంతో ఆమె గట్టిగా కేకలు పెడుతూ అక్కడికక్కడే మృతిచెందింది. యువకుడికీ మంటలు అంటుకోవడంతో గాయాలయ్యాయి. అతడు గడియ తీసి పారిపోతుండగా కుటుంబసభ్యులు, స్థానికులు పట్టుకున్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనాస్థలికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. గాయాలతో ఉండటంతో రాఘవేంద్రను 108 వాహనంలో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలిక మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

## భార్యను హత్య చేసి..ఇప్పుడు ఆత్మహత్య

### పాశ్చాత్తాపంతో తట్టుకోలేక బలవన్మరణం

**చిత్తూరు,(క్రైమ్ మిర్రర్):** మనస్పర్థల కారణంగా భార్యను హత్య చేశాక ఇప్పుడు పశ్చాత్తాపం చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామంలో తలెత్తుకు తిరిగే పరిస్థితి లేకపోవడంతో భర్త ఆత్మహత్య చేసుకున్నాడు,. ఈ ఘటన చిత్తూరు జిల్లా రామకుప్పం మండల పరిధిలో ఆదివారం వెలుగు చూసింది.రామకుప్పం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బైపరెడ్లపల్లికి చెందిన గంగిరెడ్డి, సుజాత దంపతులకు పదేళ్ల కిందట వివాహం జరిగింది. బతుకుదెరువు కోసం బెంగళూరులో స్థిరపడి కూరగాయల వ్యాపారంతో జీవనం సాగించేవారు. ఆరునెలల క్రితం భార్యాభర్తల మధ్య ఏర్పడిన స్పర్థల కారణంగా ఘర్షణ జరిగింది. క్షణికావేశంలో గంగిరెడ్డి భార్య సుజాతపై కత్తితో దాడి చేయడంతో ఆమె మృతి చెందింది. బెంగళూరులోనే అతను పోలీసులకు లొంగిపోయాడు. ఆరునెలలు జైలుశిక్ష అనుభవించి శనివారం బెయిల్‌పై విడుదలయ్యాడు. శనివారం రాత్రి స్వగ్రామం వచ్చాడు. పిల్లలతో కలిసి భోజనం చేశాడు. ఉదయం లేచిచూసే సరికి తండ్రి కనిపించకపోవడంతో చుట్టుపక్కల గాలించారు. చివరకు సుజాత సమాధి వద్ద పక్కనే ఉన్న చెట్టుకు గంగిరెడ్డి(48) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని కనిపించాడు.

## శ్రీశైలం వద్ద యువతి ఆత్మహత్యాయత్నం

**శ్రీశైలం, (క్రైమ్ మిర్రర్):** శ్రీశైలం శిఖరేశ్వరం వద్ద ఓ యువతి ఆత్మహత్యాయత్నం చేసింది. స్థానికంగా ఉన్న గోడపై నుంచి ఓ యువతి నిన్న అడవిలోకి దూకింది. రాత్రంతా శిఖరేశ్వరం అడవిలోనే యువతి గడిపింది. సమాచారం అందుకున్న శ్రీశైలం పోలీసులు నిన్న రాత్రి నుంచి ఉదయం వరకు గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం శిఖరేశ్వరం అడవిలో యువతిని పోలీసులు గుర్తించారు. అడవి నుంచి యువతిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. బాధిత యువతిని తెనాలి మండలం కొలకలూరుకు చెందిన వెన్నెలగా గుర్తించారు. అనంతరం వెన్నెల తల్లిదండ్రులకు శ్రీశైలం పోలీసులు సమాచారం అందించారు. యువతి ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## సీఎం చంద్రబాబుకు బొత్స సత్యనారాయణ ధన్యవాదాలు

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసీపీ నేతలు ఎన్నో మాటల తూటాలు పేలారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను కూడా ఎన్నో సార్లు తప్పుబట్టారు. వైసీపీ పాలనే బెటర్ అంటూ పోకడలకు పోయారు కూడా. ఇప్పుడు తాజాగా ప్రభుత్వం నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌ను ఉద్దేశిస్తూ ఎమ్మెల్సీ బొత్స సత్యానారాయణ పలు వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. వైసీపీ హయాంలో నాడు- నేడు కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులు పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లో కనిపించాయంటూ కామెంట్స్ చేశారు. బొత్స ఇంకా మాట్లాడుతూ.. విశాఖలో డ్రగ్స్ వ్యవహారంపై తాను మళ్ళీ కేంద్రానికి లేఖ రాస్తున్నట్లు తెలిపారు. "డ్రగ్స్‌కు సంబంధించి మాపై విష ప్రచారం చేశారు.. ఎన్నికల్లో లబ్ధి పొందారు" అంటూ విరుచుకుపడ్డారు.

## దేశంలో కలకలం రేపుతున్న బాంబు బెదిరింపులు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** దేశంలో వరుస బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. ఇవాళ ఉదయం దేశ రాజధాని ఢిల్లీలోని ఏకంగా 44 పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మహారాష్ట్రలోని ఓ హెూటల్‌కు ఈ తరహా బెదిరింపులే వచ్చాయి. నాగ్‌పూర్‌లోని గణేష్‌పేట్ కాలనీ ప్రాంతంలో గల హెూటల్ ద్వారకామాయికి బాంబు బెదిరింపులు వచ్చాయి. ఆగంతకులు ఈ మెయిల్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారు. అప్రమత్తమైన హెూటల్ యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనాస్థలికి చేరుకొని తనిఖీలు చేపట్టారు. అందులోని సిబ్బందిని బయటకు పంపించారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులూ, పేలుడు పదార్థాలూ లభించలేదని నాగ్‌పూర్ పోలీస్ డీసీపీ రాహుల్ మక్నికర్ తెలిపారు. ఈ ఘటనపై విచారణ చేపట్టినట్లు వెల్లడించారు. కాగా, సోమవారం ఉదయం ఢిల్లీలోని 44 పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. ఆర్కే పురంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పశ్చిమ్ విహార్‌లోని జీడీ గోయెంకా స్కూల్ సహా మొత్తం 44 పాఠశాలలకు ఈ మెయిల్స్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. ఆయా పాఠశాలల ఆవరణలో బాంబులు అమర్చినట్లు ఆగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు. వాటిని పేల్చకుండా ఉండాలంటే 30 వేల డాలర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## పార్లమెంట్ ఎదుట ఎంపీల ఆందోళన.. అదానీ ఫొటోలతో రాహుల్ నిరసన



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. అదానీ వ్యవహారంపై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా విపక్ష ఎంపీలంతా నిరసనకు దిగారు. ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అయితే, ఈ నిరసనలకు తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు హాజరుకాలేదు. కాగా, కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.



# ప్రగ్యా జైశ్వాల్ ఏ క్రికెటర్‌తో డేట్‌కు వెళ్లాలనుకుంటుందో తెలుసా..?

కంచె సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రగ్యాజైశ్వాల్ ఆ తర్వాత అఖండ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది. ఈ జబల్ పూర్ భామ తాను సింగిల్‌గా ఉన్నానని, తనకు ఇష్టమైన వ్యక్తితో మింగిల్ అయ్యేందుకు రెడీగా ఉన్నానని చెప్పి అందరికీ షాకిచ్చింది.ఓ ఇంటర్వ్యూలో మీరు ఒకవేళ డేట్‌కు వెళ్లాలనుకుంటే ఏ క్రికెటర్‌ను సెలెక్ట్ చేసుకుంటారని ప్రశ్నించాడు యాంకర్. శుభ్‌మన్ గిల్ పేరు చెప్పడంతోనే.. పెద్దగా నవ్విన ప్రగ్యాజైశ్వాల్.. ఎందుకు కాదు..? విధి తలిస్తే ఏదైనా జరుగొచ్చు. నేను విధిని నమ్ముతానంటూ చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. ప్రగ్యా జైశ్వాల్ ప్రస్తుతం బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న డాకు మహారాజ్‌లో నటిస్తుండగా.. షూటింగ్ పూర్తయింది.ఇక అఖండ 2లో మరోసారి బాలకృష్ణకు జోడీగా కనిపింబోతుంది. రామోజీఫిలిం సిటీలో వేసిన సెట్‌లో సీక్వెల్ షూటింగ్ మొదలు కానుంది. ప్రగ్యా జైశ్వాల్ మరోవైపు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటిస్తోన్న టైసన్ నాయుడు చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.



# ఇదో భావోద్వేగ ప్రయాణం


మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ముఫాసా- ది లయన్ కింగ్'. బారీ జెంకిన్స్ దర్శకుడు. 2019లో వచ్చిన యానిమేటెడ్ ఫిల్మ్ 'ది లయన్ కింగ్'కి కొనసాగింపుగా వాల్ట్ డిస్నీ పిక్చర్స్ పతాకంపై ఈ సినిమా రూపొందింది. ఇందులో ప్రధాన పాత్ర అయిన 'ముఫాసా'కి అగ్ర హీరో మహేశ్‌బాబు వాయిస్ ఓవర్ ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో మహేశ్‌బాబు సతీమణి నమ్రతా శిరోద్కర్ ఘట్టమనేని ఈ సినిమా పోస్టర్‌ని ఆదివారం హైదరాబాద్‌లో లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నమ్రత మాట్లాడుతూ 'ఇది ఫ్యామిలీ ఎమోషనల్ రైడ్. మహేశ్ చాలా ఎంజాయ్ చేస్తూ డబ్బింగ్ చెప్పారు. తప్పకుండా అందరికీ నచ్చుతుంది.' అని తెలిపారు. ఇంకా ఇందులోని కీలక పాత్రలైన టాకా, టిమోన్ పాత్రలకు వాయిస్ ఓవర్స్ ఇచ్చిన సత్యదేవ్, అలీ కూడా ఈ సమావేశంలో మాట్లాడారు. ఇందులోని పుంబా పాత్రకు బ్రహ్మానందం, కిరోస్ పాత్రకు అయ్యప్ప పి.శర్మ వాయిస్ ఓవర్స్ ఇచ్చారు. డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లిష్, హిందీ, తెలుగు, తమిళం భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది.

# యువ దర్శకునితో మెగా ప్రాజెక్ట్?



ఒక్క సినిమా డైరెక్ట్ చేసిన వశిష్ఠకు, తన సినిమాను డైరెక్ట్ చేసే ఛాన్స్ ఇచ్చేశారు చిరంజీవి. ఆ సినిమానే 'విశ్వంభర'. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ఇదిలావుంటే.. 'విశ్వంభర' తర్వాత మరో కుర్ర డైరెక్టర్‌తో సినిమా చేయనున్నారట చిరంజీవి. తనెవరో కాదు, 'దసరా'తో నానికి భారీ విజయాన్ని ఇచ్చిన శ్రీకాంత్ ఓదెల. ప్రస్తుతం నానితోనే 'ప్యారడైజ్' అనే సినిమా చేస్తూ బిజీగా ఉన్నారు శ్రీకాంత్. ఈ సినిమా తర్వాత మెగా మూవీకి ఆయన రెడీ అవుతారనేది లేటెస్ట్ న్యూస్. ఇటీవలే చిరంజీవికి ఆయన ఓ కథ వినిపించారని, ఆ కథ చిరంజీవికి కూడా బాగా నచ్చిందని, బౌండ్ స్క్రిప్ట్‌ని సిద్ధం చేయమని శ్రీకాంత్‌ని చిరంజీవి ఆదేశించారనేది ఫిల్మ్‌వర్గాల్లో బలంగా వినిపిస్తున్న టాక్. చిరంజీవి 'విశ్వంభర', శ్రీకాంత్ ఓదెల 'ప్యారడైజ్'.. ఈ రెండు సినిమాలు పూర్తయ్యాక, ఈ మెగా ప్రాజెక్ట్ ఉంటుందట. ఈ వార్త ఫిల్మ్ వర్గాల్లో పొక్కడంతో కుర్ర డైరెక్టర్లకు అవకాశాలిస్తూ భిన్నమైన ప్రయాణాన్ని చిరంజీవి సాగిస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఆ వార్తలో నిజమెంత?



ప్రస్తుతం రవితేజ 'మాస జాతర' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. భాను భోగవరపు దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది మే9న విడుదల కానుంది. ఇదిలావుంటే.. రవితేజ లైనప్ విషయంలో ఓ క్రేజీ న్యూస్ ఒకటి వినిపిస్తున్నది. తమిళంలో ఓ స్టార్ హీరో నటిస్తున్న భారీ పాన్ ఇండియా సినిమాలో ప్రత్యేక పాత్ర చేయడానికి రవితేజ అంగీకరించారట. వివరాల్లోకెళ్తే.. సూర్య కథానాయకుడిగా ఆర్.జె. బాలాజీ దర్శకత్వంలో ఓ భారీ పాన్ ఇండియా సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఆ సినిమాలోనే రవితేజ స్పెషల్ రోల్ చేయనున్నారట. ఇటీవలే రవితేజకి దర్శకుడు బాలాజీ క్యారెక్టర్‌ని నరేట్ చేశారని, పాత్ర నచ్చడంతో నటించేందుకు రవితేజ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలుస్తున్నది. ప్రస్తుతం ఈ విషయం ఫిల్మ్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. గత ఏడాది చిరంజీవి 'వాల్తేరు వీరయ్య'లో రవితేజ స్పెషల్ రోల్ చేసిన విషయం తెలిసిందే.



# నేనేం ఐటమ్ గర్ల్‌ని కాదు

రజనీకాంత్ 'జైలర్'లో 'వా.. కావాలయ్యా.. దా.. దా..' అంటూ ఐటమ్ నంబర్లో చెలరేగిపోయింది తమన్నా. ఆ సినిమాలో ఆమె చేసింది చిన్న పాత్రే అయినా.. ఆ పాట, అందులో తమన్నా నాట్యాభినయం కొన్ని నెలలపాటు సోషల్ మీడియాను కుదిపేశాయనే చెప్పాలి. రీసెంట్‌గా 'స్త్రీ 2'లో కూడా ఓ చిన్న పాత్ర చేశారు తమన్నా. అందులో కూడా 'ఆజ్ కీ రాత్..' పాటలో సందడి చేశారు. ఆ సినిమా ఏకంగా 900కోట్ల క్లబ్‌లో చేరింది. దాంతో 'తమన్నా ఐటమ్ సాంగ్ చేస్తే సినిమా హిట్' అనే సెంటిమెంట్ మొదలైంది. మామూలుగానే సినిమావాళ్లకు సెంటిమెంట్లు ఎక్కువ. అందుకే.. దర్శక, నిర్మాతలంతా ఐటమ్ సాంగ్స్ చేయమంటూ తమన్నా ఇంటిముందు క్యూ కడుతున్నారట. దాంతో తమన్నా అసహనం వ్యక్తం చేశారు. రీసెంట్‌గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'నేను చేసిన పాటలు ఆ సినిమాల సక్సెస్‌లకు హెల్ప్ అవ్వడం ఆనందంగానే ఉంది. అందుకని, వరుసగా ఐటమ్ నంబర్లే చేయమంటే ఎలా? 'జైలర్' రజనీసార్ సినిమా అవ్వడంతో ఇష్టంతో చేశా. 'స్త్రీ2' డైరెక్టర్ అమర్ కౌశిక్ నాకు మంచి ఫ్రెండ్. తను అడగ్గానే కాదనలేక చేశా. అంతేతప్ప అదేపనిగా ఈ తరహా పాటలు చేయడానికి నేనేం ఐటమ్ గర్ల్‌ని కాదు..' అంటూ అసహనం వ్యక్తం చేసింది తమన్నా భాటియా.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.